RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

శనివారం 25, మార్చి 2023



# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 308 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

- ఎమర్జెన్సీని తలపిస్తున్నమోడీ పాలన
- రాహుల్‌పై వేటును ఖండించిన కెసిఆర్
- రాహుల్‌పై అనర్హత రాజ్యాంగ దుర్వినియోగం



హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు): కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్తీవ్రంగా ఖండించారు. ప్రధాని మోదీపాలన ఎమర్జెన్సీని మించిపోతుందని కేసీఆర్ మండిపడ్డారు. నేరస్తులు, దగాకోరుల కోసం ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు వేసి

మిగతా... 2లో

### రాహుల్ అనర్హతపై

## విపక్షాల భగ్గు

- బిజెపి కుట్ర రాజకీయాలపై ఫైర్
- కోర్టును ఆశ్రయించనున్న కాంగ్రెస్
- బిజెపి తీరుపై మండిపడ్డ మమతా బెనర్జీ

న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు): రాహుల్‌పై అనర్హ వేటు వేయడంపై విపో పార్టీలు మండిపడు తున్నాయి. ఈ మేరకు ప్రభుత్వ తీరును తప్పుపడు తున్నాయి. ఈ క్రమంలో రాహుల్‌కు వివిధ పార్టీల నేతలు మద్దతు



పలికారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఈ మేరకు పార్టీ అత్యవసరంగా సమావేశమయ్యింది. కోర్టులో తేల్చుకోవాలని కూడా కాంగ్రెస్ నిర్ణయించింది. మోదీ ఇంటిపేరు కలవారం దరూ దొంగలే అంటూ వ్యాఖ్యానించి రెండేళ్ల జైలుశిక్ష పొందిన కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడటంపై కాంగ్రెస్ పార్టీ నేతలతో పాటు ఇతర పార్టీల నాయ కులు మండిపడు తున్నారు. సత్యం మాట్లాడేవారి గొంతు నొక్కేందుకు బీజేపీ యత్నిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. అయినా తాము సత్యమే మాట్లాడతామన్నారు.

మిగతా... 2లో

### దర్యాప్తు సంస్థలు

# దుర్వినియోగం...

- దర్యాప్తు సంస్థలను ఉసిగొల్పుతున్న కేంద్రం
- విపక్ష పార్టీల నేతలు లక్ష్యంగా విచారణలు
- సుప్రీం గడపదొక్కిన విపక్ష పార్టీలు
- ఏప్రిల్ 5న విచారణకు సుప్రీం అంగీకారం



న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు): ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ కేసులపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఏప్రిల్ 5న విచారణ జరపనుంది. ప్రతిపక్ష నేతలపై ఈడీ, సీబీఐ తప్పుడు కేసులు పెడుతోందని పేర్కొంటూ 14 విపక్ష పార్టీలు న్యాయ స్థానాన్ని ఆశ్రయించాయి. ఈడీకి అపరిమిత అధికారాలు ఇవ్వడంపై అభ్యంతరం వ్యక్తం చేశాయి. అరెస్టుకు ముందు, తర్వాత మార్గదర్శకాలు ఇవ్వాలని విపక్షాలు పిటిషన్‌లో విజ్ఞప్తి చేశాయి. జాతీయ, ప్రాంతీయ మొత్తం 14 రాజకీయ పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఇలాంటిది గతంలో ఎన్నడూ జరగని విధంగా ఇప్పుడు జరిగిందని చెప్పుకోవచ్చు. ఈడీ, సీబీఐ సంస్థలను రాజకీయ ప్రత్యర్థులపై బీజేపీ అధికార పక్షం ఉపయోగిస్తోంది. అందరినీ తమవైపు తిప్పుకోడానికి, లేదా భయపెట్టడానికి ఈడీ, సీబీఐలను ఉపయోగించి కేసులు పెట్టిస్తోంది. దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలను విడు దల చేయాల్సిన అవసరం ఉందంటూ విపక్షాలు పిటిషన్‌లో పేర్కొన్నాయి. శుక్రవారం సీజేఐ చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విపక్షాలు ఈ పిటిషన్‌ను వేశాయి. కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై 14 ప్రతిపక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. మోదీ ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ పిటిషన్ దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం..ఏప్రిల్ 5న విచారణ చేపట్టేందుకు అంగీకరించింది. దర్యాప్తు సంస్థలు.. కేవలం బిజెపి ప్రత్యర్థులనే లక్ష్యంగా చేసుకుంటున్నా యని ఈ పిటిషన్‌లో ప్రతిపక్షాలు పేర్కొన్నాయి. బిజెపిలో చేరిన అనంతరం ఆ నేతలపై కేసులు ఎత్తివేయడం కూడా జరుగుతోందని ఆ పార్టీలు తెలిపాయి. 95శాతం కేసులు ప్రతిపక్షాలపైనే నమోదయ్యా యని పేర్కొన్నాయి. అరెస్టుకు ముందు, తర్వాత దర్యాప్తు సంస్థలు పాటిస్తున్న మార్గదర్శకాలు ఏమిటో తెలియజేయాలని ప్రతిపక్ష పార్టీలు పిటిషన్‌లో కోరాయి. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు తృణమూల్ కాంగ్రెస్, జనతాదళ్ యునైటెడ్ (జెడియు), సమాజ్‌వాది పార్టీ (ఎస్‌పి), శివసేన (ఉద్ధవ్ థాకరే వర్గం), నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి), ఆప్, భారత రాష్ట్రసమితి (బిఆర్ఎస్), డిఎంకెలు ఉన్నాయి.

### కాంగ్రెస్ ఎంపి రాహుల్‌పై

## అనర్హత వేటు

- భారత రాజకీయాల్లో అనూహ్య పరిణామం
- లోక్‌సభ సెక్రటేరియట్ నోటిఫికేషన్ విడుదల చేసిన
- తక్షణమే లోక్‌సభ సభ్యత్వం కోల్పోయిన రాహుల్
- వయొనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ నేత



న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు): భారతీ రాజ కీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసు కుంది. ఇటీవలే భారత్ జోడోయాత్రతో ప్రజల ముందుకు వచ్చిన రాహుల్ లోక్‌సభ సభ్యత్వం కోల్పోయారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు పడింది. ఎంపీగా రాహుల్ గాంధీ చెల్లుబాటు కారని లోక్‌సభ సెక్రటరీ జనరల్ ప్రకటించారు.

మిగతా... 2లో

## పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న రాహుల్

- సూరత్ కోర్టు తీర్పు తరవాత పార్లమెంట్‌కు హాజరు

న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు): సూరత్ కోర్టు తీర్పు అనంతరం రాహుల్ శుక్రవారం పార్లమెంట్ సమావేశాలకు హాజరై అందరినీ ఆశ్చర్యానికి గురి చేశారు. ఈ ఉదయం పార్లమెంట్ ప్రాంగణంలో జరిగిన పార్టీ ఎంపీల సమావేశానికి రాహుల్ హాజరయ్యారు. అనంతరం లోక్‌సభ ప్రారంభం కాగానే ఆ సమావేశం లోనూ పాల్గొన్నారు. కోర్టు తీర్పుతో రాహుల్‌పై అనర్హత వేటు పడే అవకాశం ఉందంటూ వార్తలు వినిపిస్తున్న తరుణంలో పార్లమెంట్ సమావేశాలకు హాజరుకావడం



ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రధాని నరేంద్ర మోదీ పై అనుచిత వ్యాఖ్యల కేసులో కాంగ్రెస్ అగ్రనేత , ఎంపీ రాహుల్ గాంధీ కి గుజరాత్ లోని సూరత్ కోర్టు రెండేండ్ల జైలు శిక్ష విధించిన విషయం తెలిసిందే.

మిగతా... 2లో

## రాహుల్‌పై వేటు బిజెపి దుశ్చర్య

- కాంగ్రెస్ వాయిస్ వినిపించరాదన్న కుట్ర
- రాహుల్ సస్పెన్షన్‌పై భట్టి మండిపాటు

ఆసిఫాబాద్,మార్చి24(ప్రజామంటలు): రాహుల్ గాంధీపై లోక్‌సభ వేటు వేయడాన్ని సిఎల్పీ నేత తీవ్రంగా ఖండించారు. బిజెపి దుశ్చర్యకు పరాకాష్ట అన్నారు. కేవలం లోక్‌సభలో కాంగ్రెస్ వాయిస్ లేకుండా చేయాలన్న కుట్ర కనిపిస్తోందని అన్నారు. కాంగ్రెస్ నేత జోడోయాత్రతో అధికార బిజెపిలో వణుకు పుట్టిందన్నారు. కాంగ్రెస్ వెనక్కి తగ్గదన్నారు. జిల్లాలో పిప్పిరి గ్రామం నుంచి మొదలైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 123 కిలోమీటర్ల మేర పాదయాత్ర ముగిసింది. పేపర్ల లీకేజీపై ప్రశ్నించిన పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని సిట్ కార్యాలయానికి పిలవడాన్ని భట్టి విక్రమార్క తప్పుబట్టారు. ఏదైన సమాచారం కావాలంటే దర్యాప్తు అధికారులు వారి ఇళ్లకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారు. పీసీసీ అధ్యక్షుడిని సిట్ కార్యాలయానికి పిలిపించడం అంటే ప్రభుత్వంలో ఉన్న పెద్దలు, అసలు నేరస్థులకు కాపాడడమే అని అన్నారు భట్టి. జనాల్లోకి తప్పుడు సంకేతాలు పంపడం కోసమే రేవంత్ రెడ్డిని



పిలిపించినట్లు అనిపిస్తోందన్నారు. ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నాయకులను భయపెట్టేలా, వారి గొంతు నులిమేలా చేయడం నియంతృత్వల పోకడలకు నిదర్శనమని అన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వసాధారణం అన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెంటనే తన పదవికి రాజీనామా చేయాలన్నారు. బాధ్యత రాహిత్యంగా వ్యాఖ్యలు చేసిన ఇంద్రకరణ్ రెడ్డి లాంటివారు మంత్రి వర్గంలో ఉండటం సిగ్గుచేటన్నారు. సిట్ అధికారుల

మిగతా... 2లో



### ఓయూ క్యాంపస్‌లో

# టెన్షన్..టెన్షన్

- ఓయూలో నిరుద్యోగ జెఎసి దీక్ష
- దీక్షకు అనుమతి లేదన్న పోలీసులు
- దీక్షకు వెళ్లకుండా కాంగ్రెస్ నేతల గృహనిర్బంధం
- దమ్ముంటే క్యాంపస్‌కు వచ్చి మాట్లాడాలి
- కెసిఆర్,కెటిఆర్‌లకు రేవంత్ సవాల్

హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు): ఓయూ జేఏసీ ఆధ్వర్యంలో జరుగనున్న నిరుద్యోగ దీక్షకు వెళ్లనీయకుండా కాంగ్రెస్ నేతలను పోలీసులు గృహనిర్బంధం చేశారు. రేవంత్ రెడ్డి, మల్లు రవి, అద్దంకి దయాకర్ తదితరులను గృహనిర్బంధం చేశారు. దీనిపై కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ క్రమంలో ఉస్మానియా యూనివర్సిటీలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ ఘటనకు వ్యతిరేకంగా చేపట్టిన నిరుద్యోగ మార్చ్, నిరసన దీక్ష నేపథ్యంలో విద్యార్థి సంఘాలు ఈ నిరసన దీక్షకు ప్రతిపక్ష పార్టీల నేతలను ఆహ్వానించారు. జూబ్లిహిల్స్ లోని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో పాటు ముఖ్య నేతలు మల్లు రవి, అద్దంకి, చామల కిరణ్ లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ ముందస్తు అరెస్టులను విద్యార్థి సంఘాల నేతలు ఖండించారు. సర్కారు తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. మరోవైపు క్యాంపస్ లోకి బయటి వ్యక్తులకు అనుమతి లేదని ఓయూ వీసీ స్పష్టం చేశారు.

మిగతా... 2లో



## టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

- ముగ్గురు నిందితుల కస్టడీ కోరిన సిట్
- సాక్షులుగా పలువురు ఉద్యోగులు

హైదరాబాద్, మార్చి 24 (ప్రజామంటలు): టీఎస్‌పీఎస్సీ కేసులో ముగ్గురు నిందితులను కస్టడీ కోరుతూ నాంపల్లి కోర్టు లో సిట్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. రమేష్, సురేష్, షమీమ్ లను ఏడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. ఈ కేసులో ఇప్పటికే 12 మంది అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. తాజాగా అరెస్ట్ అయిన ముగ్గురు నిందితులకు కోర్టు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఈ కేసుకు సంబంధించి మొత్తం 19మంది సాక్ష్యులను సిట్ విచారించింది. ఫిర్యాదుదారుడు అసిస్టెంట్ సెక్రటరీ సత్యనారా యణ, కాన్ఫిడెన్షియల్ సెక్షన్ అధికారి శంకర లక్ష్మిని సిట్ సాక్షులుగా చేర్చింది. ప్రవీణ్, రాజ శేఖర్ వద్ద పనిచేసిన జూనియర్ అసిస్టెంట్‌లను అలాగే కర్మన్ ఘాట్‌లోని ఆర్ స్వేర్ హోటల్ యజమాని, సిబ్బందిని సిట్

మిగతా... 2లో

## కెసిఆర్ ఉంటే అదే పదివేలు

- రైతుల మనోగతం ఇదేనంటూ కెటిఆర్ ట్వీట్

హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు): బీఆర్ఎస్ అంటేనే భారత రైతు సమితి అని మంత్రి కేటీఆర్ అన్నారు. ఒక్క తెలంగాణలోనే అన్నదాతకు.. పెట్టుబడికి రూ.10 వేలు, పంట నష్టపోతే రూ.10 వేలు ఇస్తున్నామని చెప్పారు. అందుకే 'ఒక్క కేసీఅర్ సారు ఉంటే చాలు.. తమకు అదే పదివేలు' అని రైతుల మనోగమతమని తెలిపారు. వేరేటోళ్లను పొరపాటున నమ్మినా.. తెలంగాణ మళ్లీ వందేళ్లు వెనక్కి వెళు _ందని చెప్పారు. అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10 వేల చొప్పున పరిహారం ఇస్తామని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించిన విషయం తెలిసిందే.

మిగతా... 2లో







## మరింత జోరుగా మహిళా బిల్లు ఉద్యమం

- రాష్ట్రాల్లోనూ ధర్నాలు చేసేలా కార్యాచరణ
- చర్చలు, రౌండ్ టేబుల్ సమావేశాలకు నిర్ణయం
- సామాజిక మాధ్యమాల్లో పోస్టర్ విడుదల చేసిన కవిత

హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు): మహిళా రిజర్వేషన్ల కోసం ఉద్యమాన్ని చేపట్టిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దానిని మరింత ఉధృతం చేయను న్నారు. ఈ నెల 10న ఢిల్లీలో ధర్నా నిర్వహించి దేశ ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఆ తరవాత మరోమారు సమస్యను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని నిర్ణయించారు.

మిగతా... 2లో

## ప్రజానాడి




## మోడీకి ఎందుకు తొందరా..?

- మోడీ జీ..! లక్ష ద్వీప్ ఘటన మరిచిపోయారా..?
- కాంగ్రెస్ పార్టీ ఎం.పీ. రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి బర్తరఫ్ చేయడమేమిటీ?
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్



హైదరాబాద్ మార్చి 24 (ప్రజామంటలు): లక్ష ద్వీప్ ఎం.పీ. మహమ్మద్ ఫైజల్ కు కోర్టులో శిక్ష పడిన సందర్భంలో కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం ఫైజల్ ఎం.పీ. సభ్యత్వాన్ని రద్దు చేస్తే... కేరళ హై కోర్టు స్టే ఇచ్చిందని, ఈ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకోకుండా కాంగ్రెస్ పార్టీ ఎం.పీ. రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి బర్తరఫ్ చేసేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎందుకు తొందరా..? అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ప్రశ్నించారు.

మిగతా... 2లో

## కౌలు రైతులు ఇప్పుడు గుర్తుకొచ్చారా?

- అసలు ఎంతమంది కౌలు రైతులు ఉన్నారో తేల్చండి
- దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలి
- మీడియా సమావేశంలో రఘునందన్ డిమాండ్

హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు): ఎన్నికలు వస్తున్నాయనగానే సీఎం కేసీఆర్‌కు కౌలు రైతులు గుర్తొచ్చారని బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు మండిపడ్డారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ కౌలు రైతులు లేరు...కౌలు రైతులకు ఎలాంటి పరిహారం ఇవ్వం అని కుండబద్దలు కొట్టారని..కానీ ఇప్పుడు ఎన్నికలు వస్తున్నందున వారిపై ప్రేమ పుట్టిందని ఎద్దేవా చేశారు. 2014 నుంచి ఇప్పటి దాక రాష్ట్ర ప్రభుత్వం ఎంత మంది కౌలు రైతులను గుర్తించిందో శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతేడాది జులై 17న ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులకు పరిహారం ఇస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించినట్లు గుర్తుచేశారు. వారిలో ఎంతమందకి



నష్టపరిహారం ఇచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 7 జులై 2022లో భూపాలపల్లి, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో భారీ వర్షాలు పడితే విదేశీ కుట్ర జరిగిందని..క్లౌడ్ బరస్ట్ చేసి తెలంగాణపై వర్షాలు కురిపించారని సీఎం కేసీఆర్ ప్రకటించారని రఘునందన్ రావు గుర్తు చేశారు. ఆ రోజు విదేశీ కుట్ర జరిగిందన్న కేసీఆర్.. ఇప్పుడు ఏ కుట్రలో భాగంగా వానలు పడుతున్నాయని ప్రశ్నించారు. ఈ విదేశీ కుట్రపై సిట్ వేశారా..అమెరికా వెళ్లి

మిగతా... 2లో

## పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొన్న రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ ఇంటి పేరును ఉద్దేశించి కర్ణాటకలో 2019 లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాహుల్ తీవ్ర విమర్శలు చేశారు. 'దొంగలందరి ఇంటిపేరు మోదీయే ఎందుకంటూ..?' ఆయన ప్రశ్నించారు. దీనిపై బీజేపీ కోర్టుకు వెళ్లింది. రాహుల్‌పై పరువునష్టం కేసు వేశారు. ఈ కేసులో గురువారం విచారణ జరిపిన సూరత్ కోర్టు రాహుల్‌ను దోషిగా తేల్చింది. ఈ మేరకు రెండేండ్లు జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. అయితే ఈ తీర్పును పై కోర్టులో అప్పీలు చేసుకునేందుకు అవకాశం కూడా ఇచ్చింది. ఈ మేరకు శిక్షను 30 రోజుల పాటు నిలుపుదల చేసింది. నేర నిరూపణ రుజువైతే ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎవరైనా తమ సభ్యత్వం కోల్పోవాల్సి వస్తుందని గతంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం.. పార్లమెంట్ సభ్యులు ఏదైనా కేసులో దోషిగా తేలి, కనీసం రెండేండ్లు అంతకంటే ఎక్కువ జైలు శిక్ష పడితే తీర్పు వచ్చిన క్షణం నుంచి వారు ఆ పదవికి అనర్హులవుతారు. అంతేకాదు ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా ఆరేండ్లపాటు అనర్హులుగా ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో రాహుల్ రాజకీయ భవితవ్యంపై తీవ్ర చర్చ జరుగుతోంది.

## రాహుల్ అనర్హతపై విపక్షాల భగ్గు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని కాపాడేం దుకు అవసరమైతే జైలుకు వెళ్తామని ఖర్గే చెప్పారు. అదానీపై ప్రశ్నించినందుకే రాహుల్‌పై వేటేశారని కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎంపీ కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. దేశంలో కక్ష సాధింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అధిర్ రంజన్ చౌధరి ఆరోపించారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ పాపులారిటీ పెరగడం వల్లే ఆయనపై వేటేశారని చెప్పారు. పార్లమెంట్ నుంచి తొలగించగలరు కానీ కోట్లాది మంది ప్రజల హృదయాలనుంచి రాహుల్‌ను తొలగించలేరని కర్ణాటక కాంగ్రెస్ అధ్యక్షుడు డీకే శివకుమార్ చెప్పారు. రాహుల్‌పై వేటు రాజకీయ ప్రేరితమని, తొందరపాటు చర్య అని కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వీ అభిప్రాయపడ్డారు. రాహుల్ గొంతు నొక్కడానికి ప్రభుత్వం కొత్తదార్లు వెతుకుతోందని ఆయన ఆరోపించారు.ప్రతిపక్ష నేతలను బీజేపీ టార్గెట్ చేసిందని తృణమూల్ అధినేత్రి, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీఆరోపించారు. ప్రసంగాలను బట్టి కూడా అనర్హత వేటు వేయడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని దిగజార్చారని మమత మండిపడ్డారు. దొంగ అన్నందుకు రాహుల్ సభ్యత్వం తొలగిస్తారా అని శివసేన ఉద్ధవ్ వర్గం అధినేత ఉద్ధవ్ థాకరే కన్నెర్ర చేశారు. దేశంలో దొంగలు, దోపిడిదారులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, వారిని శిక్షించకుండా రాహుల్‌ను శిక్షిస్తారా అని ఉద్ధవ్ ప్రశ్నించారు. దీన్ని ప్రజాస్వామ్య హత్యగా ఆయన అభివర్ణించారు. నియంతృత్వానికి ఇది ఆరంభ శూచిక అని ఉద్ధవ్ అభిప్రాయపడ్డారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు, యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ తన తనయుడు రాహుల్ గాంధీ ఢిల్లీ నివాసానికి చేరుకున్నారు. రాహుల్‌పై లోక్‌సభ సచివాలయం అనర్హత వేటు నేపథ్యంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు. నిజాలు మాట్లాడినందుకు రాహుల్ గాంధీకి శిక్ష పడిందని.. సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పుపై ఆయన పైకోర్టులో అప్పీలు చేస్తారని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కోర్టు గుజరాతీ భాషలో ఇచ్చిన 170 పేజీల తీర్పును ఆంగ్లంలోకి అనువాదం చేయాల్సి ఉందని.. దీనిపై అప్పీలుకు వెళ్లే పనిలో ఉన్నామని ఆ పార్టీ అధికార ప్రతినిధి అభిషేక్ మను సింఘ్వీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి దేశ న్యాయ వ్యవస్థపై నమ్మకం ఉందని.. ఈ తీర్పుపై చట్టప్రకారమే ముందుకెళ్లి, ఊరట పొందుతామని చెప్పారు. రాహుల్‌ను దోషిగా పేర్కొన్న ఈ తీర్పును.. దుర్బలమైన, తప్పులతో కూడిన, చట్టపరంగా నిలవని తీర్పుగా ఆయన అభివర్ణించారు. రాహుల్‌గాంధీ విషయంలో ఈ ప్రభుత్వం ఎలాంటి అనైతికమైన చర్యలకైనా పాల్పడుతుందని దుయ్యబట్టారు. కాగా.. సూరత్ కోర్టు తీర్పు నేపథ్యంలో శుక్రవారం ప్రతిపక్షాలన్నింటితో సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ఉదయం 10 గంటలకు ఈ భేటీ నిర్వహించనున్నట్టు సమాచారం. అనంతరం 11.30 గంటలకు పార్లమెంటు నుంచి రాష్ట్రపతి భవన్ దాకా మార్చ్ చేయనున్నట్టు కాంగ్రెస్ పార్టీ వెల్లడించింది. జరుగుతున్న పరిణామాలపై రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించడానికి సమయం కోరినట్టు తెలిపింది. రాహుల్ తాను చేసే ప్రకటనల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సుప్రీంకోర్టు గతంలోనే సూచించింది. అయినప్పటికీ ఆయన ప్రవర్తనలో మార్పు లేదు. ఆయన సిట్టింగ్ పార్లమెంటు సభ్యుడు. ఒక ఎంపీగా.. ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నప్పుడు) తీవ్రమైన విషయం. ఎంపీల ప్రకటనలకు విస్తృత ప్రభావం ఉంటుంది. ఈ కోణంలో చూస్తే ఆయన చేసిన నేరం మరింత తీవ్రమైనది. దీనికి తక్కువ శిక్ష విధిస్తే.. ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు పంపినట్లవుతుంది. అంతేకాదు, పరువునష్టం దావా ప్రయోజనాలు నెరవేరనట్టేనని సూరత్ కోర్ట్ అభిప్రాయపడింది.



## తెలంగాణలో మూడ్రోజుల పాటు వర్షాలు

- హెచ్చరించిన వాతావరణశాఖ

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** రానున్న మూడు రోజులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు పడనున్నట్లు వాతావరణ శాఖ ప్రకటించింది. శని, ఆది, సోమవారాల్లో తెలంగాణ జిల్లాలతోపాటు.. హైదరాబాద్ లో వర్షాలు పడతాయని హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మార్చి 24వ తేదీ శుక్రవారం తూర్పు జిల్లా, హైదరాబాద్ లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలకు అవకాశాలున్నట్టు తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానలు పడతాయని.. గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ వేగంతో వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరీ ముఖ్యంగా.. శని, ఆదివారాలు ఉత్తర జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉంది వాతావరణ శాఖ స్పష్టం చేసింది. మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని.. సాయంత్రానికి వాతావరణ చల్లబడి వర్షాలు కురుస్తాయని తెలిపింది. మొన్నటి వరకూ ఉన్నంత తీవ్రస్థాయిలో ఉరుములు, మెరుపులు, వడగండ్లు పడవు అని.. వర్షాలు అయితే ఉంటాయని వెల్లడించింది వాతావరణ శాఖ. ప్రస్తుతం రాష్టంలోని కొన్ని జిల్లాల్లో గరిష్టంగా 36 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## తిట్టే హక్కు ఎవరికీ లేదు

### సూరత్ తీర్పు చారిత్రకమన్న కేంద్ర మంత్రులు

**న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు):** కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దుపై భారతీయ జనతా పార్టీస్పందించింది. తిట్టే హక్కు ఎవ్వరికీ లేదని బీజేపీ నేతలు అభిప్రాయపడ్డారు. చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. సూరత్ కోర్టు తీర్పు చారిత్రకమని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. చట్టం ముందు అందరూ సమానులేనని, కోర్టు తీర్పుతో బీజేపీకి ఏ సంబంధమూ లేదన్నారు. తిట్టే హక్కు ఎవరికీ లేదని ఆయన స్పష్టం చేశారు.

మోదీ ఇంటి పేరు కలవాలందరూ దొంగలే అని రాహుల్ అనడం తప్పని ధర్మేంద్ర ప్రధాన్ చెప్పారు. కులం మొత్తాన్నీ దొంగ అని రాహుల్ ఎలా అంటారని కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ప్రశ్నించారు. వాక్ స్వాతంత్ర్యం అంటే కులాలను అవమానపరచడం కాదన్నారు. రాహుల్ ఓబీసీ కులాలను తిట్టాడని, విమర్శించలేదని భూపేంద్ర యాదవ్ గుర్తు చేశారు. పైగా తన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పడం లేదన్నారు. విదేశాల్లో కూడా రాహుల్ దేశాన్ని అవమానించారని భూపేంద్ర యాదవ్ చెప్పారు.

# కాంగ్రెస్ ఎంపి రాహుల్‌పై అనర్హత వేటు

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీకి సూరత్ కోర్టు రెండేళ్లు జైలు శిక్ష విధించడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఈ మేరకు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో ఆయన లోక్‌సభ సభ్యుడిగా అనర్హత పొందారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై.. లోక్‌సభ సెక్రటేరియేట్ అనర్హత వేటు విధించింది. లోక్‌సభ నుంచి ఆయన్ను డిస్క్వాలిఫై చేశారు. దీంతో ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు అయ్యింది. మార్చి 23వ తేదీ నుంచి అనర్హత వేటు అమలులోకి వస్తుందని లోక్‌సభ సెక్రటేరియేట్ తెలిపింది. ప్రధాని మోదీని ఇంటిపేరుతో దూషించిన కేసులో సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే.

నేరపూరిత పరువునష్టంకేసులో దోషిగా తేలినందు వల్లే రాహుల్‌కు అనర్హత తప్పలేదు. ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8 ప్రకారం ఈ చర్య తీసుకున్నట్లు లోక్‌సభ సెక్రటేరియేట్ తన లేఖలో పేర్కొంది. దీంతో రాహుల్ గాంధీ 8 ఏళ్ల పాటు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారు. ప్రస్తుతం రాహుల్ కేరళలోని వయొనాడ్ నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. పరువునష్టం కేసులో సూరత్ కోర్టు రెండేళ్ల జైలు శిక్ష విధించిన నేపథ్యంలో లోక్‌సభ ఈ నిర్ణయం తీసుకుంది. జైలుశిక్ష కారణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. 2019 కర్ణాటకలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కోలార్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రధాని మోడీని కించపర్చే విధంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. మోడీ ఇంటి పేరు ఉన్నవారందరూ దొంగలు అంటూ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. దీనిపై గుజరాత్ బీజేపీ ఎమ్మెల్యే పూర్ణేశ్ మోడీ.. సూరత్ కోర్టులో పరువునష్టం దావా వేశారు. దీనిపై విచారించిన కోర్టు... రాహుల్ గాంధీ వాంగ్మూలాన్ని నమోదు చేసింది. తాను అలా అనలేదని రాహుల్ వివరణ ఇచ్చారు. అయితే కోర్టు మాత్రం రాహుల్ గాంధీని దోషిగా తేల్చి..రెండేళ్లు జైలు శిక్ష విధించింది. రూ.15 వేల అపరాధం కూడా విధించింది. ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం రెండేళ్లు లేదా అంతకంటే ఎక్కువ జైలుశిక్ష పడిన వ్యక్తి తీర్పు వెలువడిన తేదీ నుంచి రాజ్యాంగ పదవుల్లో ఉండటానికి గానీ లేదా ఎన్నికల్లో పోటీ చేయడానికి గానీ వీల్లేదు. ఈ నేపథ్యంలోనే లోక్ సభ జనరల్ సెక్రటరీ రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారు. దీనికి సంబంధించి లోక్‌సభ సెక్రటేరియట్ నుంచి సర్క్యులర్ జారీ అయింది. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 8(3) ప్రకారం ఆయనపై అనర్హత పడింది. సూరత్ కోర్ట్ తీర్పు ప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఆయనపై వెంటనే చర్యలకు దిగింది. కేరళలోని వయనాడ్ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాహుల్ గాంధీని సూరత్ కోర్ట్ ఆఫ్ చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేట్ దోషిగా తేల్చడంతో లోక్‌సభ సభ్యత్వం నుంచి అనర్హత వేటు పడింది. దోషిగా తేలిన 23 మార్చి 2023 నుంచి నుంచి అనర్హత వర్తిస్తుంది. భారత రాజ్యాంగం ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 8లోని ఆర్టికల్ 102(1)(ఇ) ప్రకారం నిర్ణయం తీసుకున్నాం' అని పేర్కొంటూ లోక్‌సభ సెక్రటరీయేట్ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్ సర్క్యూలర్ జారీ చేశారు. ఈ కేసులో సూరత్ కోర్ట్ ప్రస్తుతానికి కోర్టు 30 రోజుల బెయిల్ ఇచ్చినా తర్వాత ఆయనకు న్యాయపరమైన చిక్కులు ఎదురుకాబోతున్నాయి.

పై కోర్టులు కనుక సూరత్ కోర్ట్ తీర్పును కొట్టేయకపోతే రాహుల్ ఎనిమిదేళ్లపాటు ఎన్నికల్లో పోటీ చేయలేరు. అయితే సూరత్ కోర్ట్ తీర్పుపై ఉన్నత న్యాయస్థానానికి వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.

# ఓయూ క్యాంపస్‌లో టెన్షన్..టెన్షన్

(మొదటి పేజీ తరువాయి)

టీఎస్పీఎస్సీ పేపర్ లీక్ తో రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థి సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఓయూలో ఏం జరగ బోతుందన్న దానిపై టెన్షన్ వాతావరణం నెలకొంది. పేపర్ లీకేజీ అంశంపై ఉస్మానియా విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. లీకేజీ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 24, 25వ తేదీల్లో ఓయూ ఆర్ట్స్ కాలేజీ ముందు మహాదీక్షకు విద్యార్థులు పిలుపునిచ్చారు. పేపర్ లీకేజీ బాధ్యులైన టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్దన్ రెడ్డిని బర్తరఫ్ చేయాలని విద్యార్థులు డిమాండ్ చేసారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని విద్యార్థులు పట్టుపడుతున్నారు. న్యాయపరంగా తాము పోరాటం చేస్తుంటే పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడమేంటంటని ప్రశ్నించారు. అటు క్యాంపస్‌కి వచ్చే అన్ని గేట్లను ఓయూ సెక్యూరిటీ మూసివేశారు. ఎవరిని లోపలికి అనుమతించలేదు. మరోవైపు నిర్యుద్యోగ మార్చ్‌కు విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు ఓయూ వద్దకు విద్యార్థులు భారీగా చేరుకున్నారు. దీక్షకు ఎలాంటి అనుమతి లేదంటూ పోలీసులు జేఏసీ నాయకులను అరెస్ట్ చేశారు. రెండు రోజుల పాటు క్యాంపస్ లో హై అలెర్ట్‌ను ప్రకటించారు. ఇదిలావుంటే తమను గృహనిర్బంధం చేయడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ట్విట్టర్ వేదికగా స్పందించారు. పోలీసులను పంపి, నన్ను గృహనిర్బంధం చేయడం కాదు? కేసీఆర్, కేటీఆర్‌లకు దమ్ముంటే టీఎస్పీఎస్సీ ప్రశ్నాపత్రాల కుంభకోణంపై ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల సమక్షంలో చర్చకు రావాలి. మీరు సచ్ఛీలురైతే, స్కాంలో మీ పాత్రలేకపోతే నా సవాల్‌ను స్వీకరిం చాలని అంటూ రేవంత్ ట్వీట్ చేశారు. కాగా.. నిరు ద్యోగ మహాదీక్షకు రేవంత్ హాజరు కావడంపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇంటి వద్ద టెన్షన్ వాతావరణం చోటు చేసుకుంది. ఓయూ జేఏసీ దీక్షకు అనుమతి లేదంటూ.. రేవంత్ ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్ళకుండా అరెస్ట్ చేసేందుకు పోలీస్‌లు అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు. అయితే ఓయూకు వెళ్లి తీరతానని రేవంత్ చెబుతున్నారు. దీక్ష జరిగి తీరుతుందని ఓయూ విద్యార్థులు స్పష్టం చేసారు. ఓయూకు వస్తే రేవంత్‌ను అడ్డుకుని తీరుతామని బీఆర్ఎస్వీ హెచ్చరిస్తోంది. అయితే రేవంత్ మహా దీక్షకు హాజరు కానున్న నేపథ్యంలో ఆయన ఇంటి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. రేవంత్ ఇంటికి వెళ్లే దారులన్నీ మూసేశారు. రేవంత్ ఇంటికి ఎవరూ రాకుండా పోలీసులు అడ్డుకుంటున్నారు. ఈ క్రమంలోనే రేవంత్‌ను హౌస్ అరెస్ట్ చేశారు.

# టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు

(మొదటి పేజీ తరువాయి)

సాక్ష్యులుగా చేర్చింది. ఈ నెల 4న ఆర్ స్క్వేర్ హోటల్‌లో నీలేష్, గోపాల్‌తో పాటు డాక్యా బస చేశారు. హోటల్‌లో నిందితులు రెండు రూంలు తీసుకున్నారు. ఆర్ స్క్వేర్ హోటల్‌లో 107, 108 రూంలలో ప్రశ్నాపత్రం చూసి ప్రిపేర్ అయిన ఇద్దరు నిందితులు... తర్వాత నేరుగా పరీక్షా కేంద్రానికి వెళ్లారు. హోటల్‌లో సీసీ కెమెరాలతో పాటు, సిబ్బంది వాంగ్మూలాన్ని సిట్ నమోదు చేసుకుంది.టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజ్ కేసులో రీమాండ్ రిపోర్ట్ లో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికి వరకు 12 మంది నిందితులను అరెస్ట్ చేసినట్టు రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ అధికారులు పేర్కొన్నారు. తొమ్మిది మంది నిందితులతో పాటు మరో ముగ్గురుని అరెస్ట్ చేశామని.. అందులో ఇద్దరు టీఎస్పీఎస్సీ ఉద్యోగులని.. ఇప్పటివరకు నలుగురు టీఎస్పీఎస్సీ ఉద్యోగులను అరెస్ట్ చేసినట్లు సిట్ పేర్కొంది. ప్రవీణ్ టీఎస్పీఎస్సీ సెక్రెటరీ పిఏ, రాజశేఖర్, నెట్ వర్క్ అడ్మిన్, షమీమ్ ఏఎస్‌వో, ఃరాజశేఖర్ డాటా ఎంట్రీ ఆపరేటర్ అని, నిందితుల్లో మరో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులని పోలీసులు తెలిపారు. 19 మంది సాక్ష్యులను విచారించినట్టు రీమాండ్ రిపోర్ట్‌లో సిట్ అధికారులు తెలిపారు. టీఎస్పీఎస్సీ ఉద్యోగి శంకర్ లక్ష్మిని ప్రధాన సాక్షిగా పేర్కొన్నారు. శంకర్ లక్ష్మితో పాటు టీఎస్పీఎస్సీ, తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీస్ ఉద్యోగులను సాక్షులుగా పేర్కొన్నట్టు సిట్ తెలిపింది. కర్మన్ ఘాట్‌లోని ఒక హోటల్‌లోని యాజమని, ఉద్యోగిని సాక్షిగా పేర్కొన్నారు. హోటల్‌లోని సీసీటీవీ కెమెరాలో పేపర్ ఎక్సెంజ్ వ్యవహారం నిక్షిప్తమైంది. ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు షమీమ్, రమేష్, సురేష్‌లను అరెస్ట్ చేసి.. నిందితుల నుంచి ఒక ల్యాప్ టాప్, మూడు మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సిట్ అధికారులు పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేసు రిమాండ్ రిపోర్ట్‌లో కీలక అంశాలు వెలుగు చూశాయి. నిందితుల రిమాండ్ రిపోర్ట్ ఏబీఎన్ చేతికి చిక్కింది. ఇప్పటి వరకూ 12 మంది నిందితులను ఆరెస్ట్ చేసినట్టు రిమాండ్ రిపోర్ట్‌లో సిట్ పేర్కొంది. తొమ్మిది మంది నిందితులతో పాటు మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. ముగ్గురిలో ఇద్దరు టీఎస్‌పీఎస్సీ ఉద్యోగులు ఉన్నారు. ఇప్పటి వరకూ మొత్తంగా నలుగురు టీఎస్‌పీఎస్సీ ఉద్యోగులను అధికారులు అరెస్ట్ చేశారు. ప్రవీణ్, రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు షమీమ్, రమేష్, సురేష్ లను సిట్ అరెస్ట్ చేసింది. ముగ్గురు నిందితుల నుంచి ఒక ల్యాప్ టాప్, మూడు మొబైల్ ఫోన్స్‌ను సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# మరింత జోరుగా మహిళా బిల్లు ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఇడి దర్యాప్తులో భాగంగా కొంత అంతరాయం ఏర్పడింది. మహిళా బిల్లు ఉద్యమాన్ని విస్తరించడంలో భాగంగా శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో కవిత ఓ పోస్టర్‌ను విడుదల చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఎందుకు ప్రాధాన్యం కాకూడదు అంటూ పోస్టర్లో పేర్కొన్నారు. అలాగే దేశవ్యాప్తంగా వివిధ రూపాల్లో కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో యూనివర్సిటీలు, కాలేజీల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు, చర్చలు.. వచ్చే నెలలో ఈ కార్యక్రమాలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. మహిళా బిల్లు ఉద్యమ కార్యచరణను కవిత ప్రకటించారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించడానికి మహిళా బిల్లును తీసుకురావాలంటూ కల్వకుంట్ల కవిత ఉద్యమాన్ని ఉధృతం చేశారు. ఇప్పటికే దేశరాజధాని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద నిరాహార దీక్ష చేయడంతో పాటు దాదాపు 18 పార్టీలతో, ఆయా మహిళా, సంఘాలతో సంఘాలతో భారత్ జాగృతి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే మహిళా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించాలని కవితతో పాటు పలు పార్టీల నేతలు డిమాండ్ చేశాయి. అయితే కేంద్ర ప్రభుత్వం విస్మరించిన నేపథ్యంలో ఆందోళనను మరింత తీవ్ర రూపం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు భారత జాగృతి సంస్థ కార్యాచరణను సిద్ధం చేస్తోంది. అవసరమైతే రాష్ట్రాల వారీగా ఆందోళనలకు సిద్ధం అవుతున్నారు.

## బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం

### పునర్నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన

**నిర్మల్,మార్చి24(ప్రజామంటలు):** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు అంకురార్పణ జరిగింది. దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సరస్వతి అమ్మవారి గర్భాలయ పునఃనిర్మాణంతోపాటు ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే విఠల్ రెడ్డితో కలిసి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి సీఎం కేసీఆర్ రూ.50 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇప్పటికే రూ.8 కోట్ల వ్యయంతో ఆలయ పరిసరాల్లో విశ్రాంతి భవనాలు, తదితర పనులు చేపట్టగా, రూ.22 కోట్లతో ప్రస్తుతం ఉన్న గర్భాలయాన్ని కృష్ణశిలలతో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. బాసరలో మహా సరస్వతి, మహాలక్ష్మి, మహంకాళి అమ్మవార్లు కొలువుదీరి ఉన్నారు. గర్భగుడిలో మహా సరస్వతి విగ్రహానికి కుడివైపున మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం ఉంటుంది. పైఅంతస్తులో మహంకాళి విగ్రహం ఉన్నది. సరస్వతి అమ్మవారి దర్శనం అనంతరం పక్కనే ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ప్రతిమ కనిపించేలా ఉండాలని ఆగమ శాస్త్రం చెబుతున్నది. అయితే ఇప్పుడు భక్తులు ప్రత్యేకంగా చూస్తే తప్ప మహాలక్ష్మి అమ్మవారి విగ్రహం కనిపించడం లేదు. ప్రాకార మండపానికి తూర్పు, పశ్చిమ దిశల్లో ఏడంతస్తులతో రెండు రాజ గోపురాలు, ఉత్తర, దక్షిణ దిశల్లో ఐదు అంతస్తులతో మరో రెండు రాజ గోపురాలు నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు రెడీ చేశారు. ఇప్పుడున్న ప్రాకార



మండపం మరో 50 మీటర్లు ముందుకు జరుగనుంది. ప్రస్తుతం 10 అడుగుల పొడవు 10 అడుగుల వెడల్పుతో ఉన్న గర్భగుడి 25.5 అడుగుల వెడల్పు, 16.5 అడుగుల పొడవుతో పునర్నిర్మించనున్నారు.

## ప్రజాస్వామ్యానికి చీకటి రోజు

(మొదటి పేజీ తరువాయి)

మోదీ పతనాన్ని కొని తెచ్చుకుంటున్నారని కేసీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై అనర్హత వేటు వేయడంపై కేసీఆర్ ప్రకటన విడుదల చేశారు. భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ దురంహంకారానికి, నియంతృ త్వానికి పరాకాష్ట. రాజ్యాంగబద్ద సంస్థలను దురుపయోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం గర్హనీయం అని తన ప్రకటనలో కెసిఆర్ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలువలకు చేటుకాలం దాపురించింది. మోదీ పాలన ఎమర్జన్సీని మించిపోతున్నది. ప్రతిపక్ష నాయకులను వేధించడం పరిపాటిగా మారిపోయింది. నేరస్థులు, దగాకోరుల కొసం ప్రతిపక్ష నాయకులపై అనర్హత వేటు వేసి మోదీ పతనాన్ని కొనితెచ్చుకుంటున్నారు. పార్టీల మధ్య వుండే వైరుధ్యాలకు ఇది సందర్భం కాదు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్యవాదులందరూ ముక్త కంఠంతో ఖండించాలి. బీజేపీ దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. ఇకపోతే కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీలోక్‌సభ సభ్యత్వం రద్దును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. రాహుల్‌పై అనర్హత వేటు వేయడం.. రాజ్యాంగాన్ని దుర్వినియోగపరచడమే అని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యంత అప్రజాస్వామిక పద్ధతిలో రాహుల్‌పై వేటు వేశారని, ఇది తొందరపాటు చర్య అని కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఫ్రెంచ్ తత్వవేత్త వాల్‌టేర్, జర్మన్ థియాలజిస్ట్ మార్టిన్ నిమాలర్ కోట్స్‌ను కేటీఆర్ తన ట్వీట్‌లో షేర్ చేశారు.

## రాహుల్‌పై వేటు బిజెపి దుశ్చర్య

(మొదటి పేజీ తరువాయి)

బెదిరింపులకు లొంగేది లేదన్న భట్టి విక్రమార్క.. విద్యార్థుల కోసం పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రశ్న పత్రం లీకేజీ వ్యవహారంలో టీఎస్‌పీఎస్సీ చైర్మన్, సెక్రటరీలను వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతిపక్షాలు చేసిన పోరాట ఫలితంగానే సీఎం కేసీఆర్ పంటల పరిశీలనకు వెళ్లారన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సీజన్‌లో కూడా పంట నష్టపరిహారం ఇవ్వలేదు. ఎన్నికల్లో ఓట్ల కోసమే సీఎం కేసీఆర్ పంట నష్ట పరిశీలన చేస్తున్నారన్నారు. తొమ్మిదేళ్లుగా పంట నష్టపరిహారం ఇవ్వని మీ పాలన ఇక చాలంటూ బీఆర్ఎస్‌ను ఉద్దేశించి కామెంట్ చేశారు.

## కెసిఆర్ ఉంటే అదే పదివేలు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులతో కలిసి సీఎం పర్యటించారు. ఈ సందర్భంగా సాధారణ రైతులతోపాటు కౌలు రైతులకూ పరిహారం అందిస్తామని చెప్పారు. కౌలు రైతులకు మేలు చేకూర్చేందుకు 2015 నాటి ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించిన జీవోనూ సవరిస్తామని మేలు చేస్తామని వెల్లడించారు. పలుచోట్ల రైతులతో మాట్లాడిన ముఖ్యమంత్రి వారిలో ధైర్యం నింపే ప్రయత్నం చేశారు.

## కౌలు రైతులు ఇప్పుడు గుర్తుకొచ్చారా?

(మొదటి పేజీ తరువాయి)

విదేశీ కుట్రపై నిగ్గు తేల్చారా అని చురకలంటించారు. ఎన్నికల కోసం రైతులపై ప్రేమ ఒలకపోస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో 6 ఎకరాలు దాటిన రైతులకు రైతు బంధు ఇచ్చారా అని ప్రశ్నించారు. ఫసల్ భీమాలో ఎందుకు చేరడం లేదని ఓ రైతు ప్రశ్నిస్తే..అవి ఇన్సురెన్స్ కంపెనీలకు లాభం చేకూరుతాయన్న కేసీఆర్..తాను ఇస్తున్న రైతు భీమా ఎక్కడి నుంచి ఇస్తున్నారని నిలదీశారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో కేంద్రం వాటా లేదని అబద్దాలు ఆడారని.. ప్రభుత్వం విడుదల చేసిన జీవోలోనే కేంద్రం వాటా ఉందని పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఆవు పొలంలో మేస్తే..దూడ గట్టున మేస్తుందా అన్న చందంగా కేటీఆర్ మాటతీరు ఉందని రఘునందన్ రావు మండిపడ్డారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై తనకేం సంబంధం అంటున్న కేటీఆర్..పెత్తనం మీదేసుకుని ప్రెస్ మీట్ ఎందుకు నిర్వహించారని ప్రశ్నించారు. మీడియాపై అహంకారం ఎందుకు ప్రదర్శించారని నిలదీశారు. టీఎస్పీఎస్సీ వ్యవహారంపై విద్యా శాఖ మంత్రి ఎందుకు మాట్లాడలేదన్నారు. టీఎస్పీఎస్సీ బూట్లలో కేటీఆర్ ఎందుకు కాలు పెట్టారన్నాన్నారు.

## మోడీకి ఎందుకు తొందరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేరళ హైకోర్టు ఇచ్చిన స్టే పై కేంద్ర బీజేపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందని, అయితే సుప్రీం కోర్టు కేరళ హైకోర్టు ఇచ్చిన స్టే ను సమర్థించింది అని వినోద్ కుమార్ తెలిపారు.

లక్ష ద్వీప్ ఎం.పీ. మహమ్మద్ ఫైజల్ స్థానానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈ.సీ.ఐ. నోటిఫికేషన్ ఇచ్చి కేరళ హైకోర్టు స్టేతో తిరిగి వాపస్ తీసుకోవాల్సి వచ్చిందని, ఫైజల్ ఎం.పీ.గా కొనసాగు తున్నారని వినోద్ కుమార్ గుర్తు చేశారు.

లక్ష ద్వీప్ ఘటన తెలిసీ కూడా ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు తొందర పడ్డారని, రాహుల్ గాంధీ విషయంలో నరేంద్ర మోడీకి ఎందుకు అంత తొందరా..? అని వినోద్ కుమార్ నిలదీశారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీని పార్లమెంట్ మెంబర్ పదవీ నుంచి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బహిష్కరించడం అప్రజా స్వామికమని, అనైతికమని, ఇది ప్రజాస్వామ్య వ్యవస్థకు మాయని మచ్చ అని బోయినపల్లి వినోద్ కుమార్ వ్యాఖ్యానించారు.

ప్రతిపక్ష పార్టీల నాయకులను ప్రజాస్వామికంగా ఎదుర్కొనే ధైర్యం లేక.. అనైతిక చర్యలకు పాల్పడటం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి, ముఖ్యంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి అలవాటై పోయిందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం దేశ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని వినోద్ కుమార్ అన్నారు.

సీబీఐ, ఈడీ దాడులతో విపక్ష పార్టీల నాయకులను ఇబ్బందులకు గురి చేస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం.. ఇప్పుడు తాజాగా చట్టాన్ని కూడా దుర్వినియోగం చేస్తోందని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పిలేట్ కోర్టుకు వెళ్లే అవకాశం రాహుల్ గాంధీకి ఉంటుందని, అప్పిలెట్ కోర్టుకు వెళ్ళే అవకాశం కూడా ఇవ్వకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంటు నుంచి రాహుల్ గాంధీని బర్తరఫ్ చేయడం ఎంత మాత్రం ఆమోద యోగ్యం కాదని వినోద్ కుమార్ అభిప్రాయ పడ్డారు.

రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి బర్తరఫ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉప సంహరించుకోవాలని, ప్రజాస్వామిక విలువలను కాపాడాలని వినోద్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# చైన్ స్నాచర్ పట్టివేత
# దేహశుద్ధి చేసిన స్థానికులు

**జగిత్యాల మార్చి 24 (ప్రజా మంటలు):** జిల్లా కేంద్రంలోని శిరిడి సాయి మందిరంలో అఖండ సాయి నామ సంకీర్తన కార్యక్రమములో పాల్గొని ముగ్గురు మహిళలు ఇంటికి వెళుతున్న సమయంలో బైపాస్ రోడ్ లో వెనుక నుండి బైక్ పై వచ్చిన యువకులు మహిళ నుండి బంగారు చైన్ లాక్కొని వెళ్తున్న సమయంలో మహిళా అరుపులను స్థానికులు విని దొంగల వెంట పడడంతో తహసిల్ చౌరస్తా వరకు పరిగెత్తిన దొంగను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం



పోలీసులకు అప్పగించారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చెసుకొని మరో దొంగ కోసం విచారిస్తున్నారు. దొంగ నుండి మోటార్ బైక్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# సాయిబాబా ఆలయంలో
# అఖండ నామ సంకీర్తన

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** కృష్ణానగర్ లోని స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఉదయం నుండి శ్రీ సాయి అఖండ నామ సంకీర్తన వైభవోపేతంగా బ్రహ్మశ్రీ తిగుళ్ల విషు శర్మ వైదిక కార్యక్రమంతో ప్రారంభించారు. వారం రోజుల



పాటు నిర్విరామంగా సాయి అఖండ నామ సంకీర్తన సాగుతుందని, 1008 కలశ స్థాపన జరిగి వారం రోజుల పాటు నిత్య పూజలు అందుకుంటుందని నిర్వాహకులు తెలిపారు. శ్రీ రామ నవమి మరుసటి రోజున బాబా కు 1008 కలశాల గంగాజలం మరియు షోడశ ఫల రసాభిషేకం కలదని భక్తులు అధిక సంఖ్యలో బాబా నామ సంకీర్తనలో పాల్గొని బాబా కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డి.ఎస్.పి. రత్నపురం ప్రకాష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధర్మకర్తలు నాగుల కిషన్ గౌడ్, ఎలుగందుల సత్య నారాయణ, మార కైలాసం, అయిల్నేని రాం కిషన్ రావు, కళాశ్రీ గుండేటి రాజు, తవుటు రవి, కంచి కిషన్, పూజారులు వేణు మాధవ చార్య, సంజయ్, పంజాల తిరుపతి గౌడ్ తదితరులు హాజరయ్యారు.

# కరాటేలో ప్రథమ స్థానం
# పొందిన విద్యార్థులకు డ్రెస్సుల అందజేత

**మల్లాపూర్ మార్చి 24 (ప్రజామంటలు):** జెడ్.పి.హెచ్.ఎస్. మొగిలిపేట్ పాఠశాలలో మెట్ పెల్లి డివిజన్ స్థాయిలో కరాటే లో ప్రథమ స్థానంలో నెగ్గిన




మొగిలిపేట్ విద్యార్థులకు మల్లాపూర్ మండలం ఎస్సై జి. నవీన్ కుమార్ బహుమతులు అందజేశారు. కరాటే నేర్చుకుంటున్న విద్యార్థుల కోసం పది డ్రెస్సులను కొనిచ్చిన దాత తోట తిరుపతి ( ఇల్లంతకుంట ఎస్సై) మొగిలిపేట్ వాస్తవ్యులు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం లింగన్న, గ్రామ సర్పంచ్, వన తడుపుల నాగరాజు, ఎంపీటీసీ,ఎస్ఎంసి చైర్మన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాల్మీకి నగర్‌లో
# ఉచిత కంటి వైద్య శిభిరం

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ నియోజకవర్గంలోని ఈస్ట్ మారేడ్ పల్లి లోని వాల్మీకి నగర్ కమ్యూనిటీ హాల్ లో శుక్రవారం జనహిత సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిభిరాన్ని నిర్వహించారు. హబ్సీగూడ కు చెందిన ఆనంద్ కంటి ఆసుపత్రి డాక్టర్లు శిభిరాన్ని సందర్శించిన వంద మందికి కంటి



పరీక్షలు నిర్వహించగా, ఇందులో 34 మందికి కాటరాక్ట్ ఆపరేషన్ కు సిఫార్స్ చేశారు. వీరికి సేవర్ ఆనంద్ నేత్రాలయ ఫౌండేషన్ ఉచితంగా కాటరాక్ట్ ఆపరేషన్లు చేయడానికి అంగీకరించారు. మరో 36 మందికి కళ్ళద్దాలు అవసరం పడగా వీరందరికి శ్రీవాస్తవ నృసింహా పాలపర్తి మోరంపూడి ఫౌండేషన్ ఉచితంగా కళ్ళద్దాలు ఇవ్వనున్నారు. మిగిలిన వారికి కంటికి అవసరమైన మందులు, ఐ డ్రాప్స్ లను ఉచితంగా అందచేశారు. ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, ఆపరేషన్లు, కళ్ళద్దాలు, మందులను అందచేసిన నిర్వాహకులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం

**జగిత్యాల మార్చి 24 (ప్రజా మంటలు) :** ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మెడికల్ కాలేజిలో నిర్వహించిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పి. శ్రీధర్ మాట్లాడుతూ భారతప్రభుత్వం టి.బి.ని 2025 నాటికి దేశంలో అంతమొందిచాలనే లక్ష్యం తో వివిధ కార్యక్రమాలు రూపొందించిందని, వీటన్నిటిలో ప్రజల, నాయకుల క్రియాశీల భాగస్వామ్యం ఎంతో అవసరమని, అలాగైతేనే మనం లక్ష్యాన్ని చేరుకోగలమని తెలిపారు. ప్రభుత్వం టి.బి. వ్యాధి గ్రస్తులకు పోషకాహార నిమితం ప్రతినెల రూ. 500 వారి ఖాతాలలో జమ చేయుచున్నది అని, దీంతోపాటు "నిక్షయ మిత్ర" కార్యక్రమం కింద స్వచంద సంస్థలు, వ్యక్తులనుండి వ్యాది గ్రస్తులకు సహాయాన్ని కోరుచున్నది. ఇందులో బాగంగా ఐ.యం.ఎ. జగిత్యాల, కోరుట్ల, మెట్ పల్లి వైద్యులు, ఇతర వ్యక్తులు స్వచందగా ముందుకు వచ్చి అందిస్తున్న సహాయాన్ని ఈ సందర్బంగా కొనియాడారు. ప్రపంచ టిబి దినోత్సవం, ఈ సంవత్సరం థీమ్ "అవును మేము టిబి ని ముగించగలం," అని తెలిపారు. ఇది చాల పురాతనమైన వ్యాధి అని, కొన్ని వేల సంవత్సరాలనుండి ఉంది, దీని తరువాత వచ్చిన ఎన్నో వ్యాదుల్ని ప్రపంచం నుండి ప్రాలదోలామని, ఇప్పుడు దీని పంతం పట్టాల్సిన సమయం ఆసన్నమైంది కావున ప్రతీ ఒక్కరం భాత్యత వహించి అంతమొందిచే ప్రతిన పూనుకొందం అని పిలుపునిచ్చారు. జిల్లా ప్రోగ్రాం అధికారి డా. యన్. శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో టి.బి. నిర్మూలణ కార్యక్రమం అమలు తీరును వివరిస్తూ, సి.బి.నాట్., ట్రూ నాట్ , వంటి అత్యాధునిక నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేస్తున్నా మని, దీనివల్ల వ్యాదిని సులభంగా, తొందరగా గుర్తించి, చికిత్స అందించడం వల్ల, వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చుని, వ్యాది వల్ల కలిగే నస్టాన్ని వీలైనంత తగ్గించగలమని తెలిపారు. జగిత్యాల ఐ.యం.ఎ. అధ్యక్షులు డా. టి. సురేష్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న, పెద్ద, పేద , ధనిక, ఆడ, మగ అని తేడా లేకుండా, ఎవరికైనా వచ్చే అవకాశం ఉందని, మనం లక్ష్యాన్ని చేరుకోవాలంటే అందరం కలికట్టుగా సైనికుల్లాగా పోరాడితేనే దీన్ని అంతమొందిచగలమని తెలిపారు. ఈ సందర్బంగా జిల్లలో టి.బి. వ్యాది నిర్మూలనలో విశేష సేవలందించిన, వైద్యాధికారులు, ఐ.యం.ఎ. సభ్యులు, టి.బి. సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ కార్యకర్తలను, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, టి.బి. ప్రోగ్రాం అధికారి మేమేంటో, ప్రశంసా పత్రంతో సత్కరించి,





వారి సేవలను కొనియాడారు, వీరి ఆరోగ్య కేంద్ర సిబ్బంది మిగతా వారికి స్ఫూర్తి దాయకం అని, ఇలా అందరం కలిసి పనిచేస్తే టి.బి.ని అంతం చేయగలం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణ అధికారి డా. సమి యుద్దిన్, ప్రోగ్రాం అధికారులు డా. ఎ. శ్రీనివాస్, యం. జైపాల్ రెడ్డి, కోరుట్ల ఐ. యం.ఎ. అధ్య క్షులు డా. ఆర్. రాజేశ్, పి.పి.యం. కె. హరీష్, వైద్యాధికారులు, డెమో టి. రమణ, హెచ్.ఇ. కె. భూమేశ్వర్, ట్రీట్మెంట్ సూపర్ వైసర్స్, ల్యాబ్ సూపర్ వైసార్లు, ల్యాబ్ టెక్నీషియన్స్ పాల్గొన్నారు.

# సిపిఎం జనచైతన్య యాత్రల పోస్టర్ ఆవిష్కరణ

**తరిగొప్పుల మార్చి 24 (ప్రజామంటలు):** సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు "జన చైతన్య యాత్ర" పేరుతో బస్సు యాత్ర జరుగుతుందని, ఈ యాత్ర సందర్భంగా జనగామ చౌరస్తాలో 2023 మార్చ్ 27న బహిరంగ సభను ఏర్పాటు చేయనైనది. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల నాయకులు చింతల బుచ్చయ్య, యాటెల్లి శ్రీనివాస్ పిలుపునిచ్చాడు. శుక్రవారం పార్టీ తరిగొప్పుల మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మండల కమిటీ సిపిఎం జనచైతన్య యాత్రల పోస్టర్ ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బీజేపీ 8 ఏళ్ల పాలనలో దేశానికి, దేశ భవిష్యత్‌పై జరుగుతున్న దుర్మార్గాలను ఎండగట్టడానికి, కేంద్ర ప్రభుత్వ విధానాలు, మతోన్మాదం ఎంత ప్రమాదమో తెలియజెప్పాలనే ఉద్దేశ్యంతో ఈ యాత్ర జరుగుగున్నదని పేర్కొన్నారు. బీజేపీ, దానివెనుక ఉన్న ఆర్ఎస్ఎస్ ప్రమాదకరమైన సిద్ధాంతాలు, ప్రజల మధ్య పెడుతున్న మతచిచ్చు, ఈ దేశాన్ని మధ్యయుగాల నాటి పురాతన సంస్కృతికి తీసుకుపోవడానికి చేసే దాని ప్రయత్నాలను ప్రజల ముందుంచుతామని అన్నారు. ఈ సందర్భంగా 2023 మార్చి 27న జనగామ బస్టాండ్ చౌరస్తా వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని, జనగామ మండలం లోని గ్రామాల




ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్ని వర్గాల ప్రజలు కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయని కోరారు. ఈ కార్యక్రమంలో యోహాన్, ఏదునూరి నర్సయ్య, చింతల రాజు, రాజబోయిన శ్రీను, సామంతుల సంపత్, చింతల మహేందర్, మామిడాల రమేష్, కలకుంట్ల పర్షి కే రాజు, మేడల సమ్మయ్య, సుంకరి లచ్చినారి, బాలరాజు, కోటి, నర్సింహులు, మర్రి రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 3న జనగామలో
# సిపిఐ ప్రజా పోరుయాత్ర బహిరంగ సభ

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** తెలంగాణ విభజన సందర్భంగా పార్లమెంట్‌లో ఇచ్చిన హామీల అమలకై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజా పోరు యాత్ర ఈనెల 25వ తేదీ నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని అందులో భాగంగా ఏప్రిల్ మూడవ తేదీన భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి తెలిపారు. శుక్రవారం సిపిఐ జనగామ జిల్లా కార్యాలయంలో సిపిఐ పార్టీ జిల్లా సమితి సమావేశము పాతూరి ప్రశాంత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ 2014 సంవత్సరంలో తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వము పార్లమెంట్‌లో బయ్యారం ఉక్కు పరిశ్రమ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గిరిజన విశ్వవిద్యాలయం వంటి హామీలు ఇచ్చి తొమ్మిది సంవత్సరాలు గడిచిన నేటికీ అమలు కాలేదని, తెలంగాణపై కక్ష కట్టిన బీజేపీ మోడీ ప్రభుత్వం ఇక్కడ ఇచ్చిన వాగ్దానాలను బిజెపి పాలిత రాష్ట్రాలకు తరలించి తెలంగాణ యువతకు కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిందని, పార్లమెంటులో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ తో సిపిఐ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సమస్యల సాధన కోసం సిపిఐ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున అండదండలు




అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతూరి సుగుణమ్మ మంగళంపల్లి జనార్ధన్, చొప్పరి సోమయ్య, కాబట్టి యాదగిరి, పైసా రాములు జువారి రమేష్ తోట రమేష్, చల్లోజు మల్లేశం, జీడి ఎల్లయ్య, గుంటి కుమారస్వామి, తేజాబత్ విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా

**గొల్లపల్లి మార్చి 24 (ప్రజా మంటలు):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు బాషా ఆదేశాల మేరకు పారిశుద్ధ కార్మికుల న్యాయమైన డిమాండ్ల కొరకు బీజేపీ జగిత్యాల జిల్లా అధికార ప్రతినిది బరిగేల భూమయ్య ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి వారికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు నాలుగు నెలల నుండి పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని ఒక పారిశుధ్య కార్మికుడు ఆర్థికపరమైన ఇబ్బందులను ఎదుర్కోలేక మనస్థాపం చెంది ఇటీవలే ఆత్మహత్య చేసుకున్నటువంటి విషయం మన అందరికీ తెలిసినదే ఇందుకు నిరసనగా శుక్రవారం బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కమిటీ కొప్పు భాష పిలుపుమేరకు బీజేపీ ఎస్సీ మోర్చా జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలా ఎంపిడిఓ కి వినతి పత్రం అందేశారు. ఈ సందర్భంగా బరిగేల భూమయ్య మాట్లాడుతూ.... ఇప్పటివరకు ఇవ్వనటువంటి జీతాలను వెంటనే పారిశుద్ధ్య కార్మికులకు ఇచ్చి, చనిపోయిన పారిశుధ్య కార్మికుని కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం ఇస్తున్నటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో వీరికి ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సందర్భంగా వారు మాట్లాడడం ఈ కార్యక్రమంలో బీజేపీ స్వచ్ఛ భారత్ రాష్ట్ర కన్వీనర్ మంచే రాజేష్, గొల్లపల్లి మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతుల గంగారం, మండల కార్యదర్శి సంకటి గంగారాజాం, మాజీ జిల్లా కార్యవర్గ



సభ్యులు పూట్కూరి సత్యనారాణారెడ్డి, సీనియర్ నాయకులు లింగారెడ్డి, గొల్లపెల్లి రవి, బైరాం నారాయణ, పట్టణ అధ్యక్షులు నాగరాజు, కొక్కు లక్ష్మణ్, చిలువెరీ సత్యం, సతీష్ పారిశుద్ద కార్మికులు పాల్గొన్నారు.

# సిద్దేశ్వర ఆలయంలో పూజలు
# నిర్వహించిన 'రచ్చ రవి'

### బలగం సినిమా విజయం పట్ల హర్షం

**హన్మకొండ మార్చి 24 ( ప్రజా మంటలు):** హన్మకొండ లోని సిద్దేశ్వర ఆలయంలో ప్రముఖ వర్ధమాన నటుడు "రచ్చ" రవి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చ రవి మాట్లాడుతూ.... ఇటీవలనే విడుదలైన బలగం సినిమా తనకు ఎంతో





గుర్తింపు తెచ్చిందని, అట్టి సినిమాలో మంచి పాత్రలో నటించే అవకాశం కల్పించిన నిర్మాత దిల్ రాజు దర్శకులు వేణుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బలగం సక్సెస్ తర్వాత మెగా హీరో రామ్ చరణ్, దర్శకులు ఎన్. శంకర్ ల కాంబినేషన్ లో త్వరలో రానున్న సినిమాలో అవకాశంతోపాటు బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో నటించే అవకాశం దక్కిందని, దర్శకులు బోయపాటి శ్రీను, రామ్ హీరో గా తెర కెక్కనున్న చిత్రంలో తనకు నటించే అవకాశం దక్కిందని, వరంగల్ నగరంతో తనకు అనుబంధం ఎక్కువని, తన ఇష్ట దైవం భద్రకాళి అమ్మవారు, సిద్దేశ్వర స్వామి వారి ఆశీస్సులతో ఈ స్థానానికి చేరుకున్నానని, బలగం విజయం తర్వాత ఇక్కడి దేవుళ్ళను, దేవతలను దర్శించుకోవడం తనకు ఎంతో సంతోషాన్ని, మానసిక తృప్తిని కలిగించిందని అమ్మవారి ఆశీస్సులు తనకు ఎల్లవేళలా ఉండాలని ఈ సందర్భంగా భద్రకాళి అమ్మవారిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో రచయిత పటేల్, దొడ్డి పాటి హరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 వేలు లంచంతో
# ఎసిబికి చిక్కిన పంచాయతీ కార్యదర్శి

### రెడ్ హాండెడ్‌గా పట్టుకున్న ఎసిబి అధికారులు

**జగిత్యాల జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజామంటలు):** సర్పంచ్ భర్త నే లంచం డిమాండ్ చేసి రూ. 10 వేల నగదు లంచంగా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు ఓ మహిళా పంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పని చేస్తున్న మార విజయలక్ష్మి ఆగ్రామ సర్పంచ్ భర్త అయిన ఎడమల లక్ష్మా రెడ్డి అనే కాంట్రాక్టర్ నుండి రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా శుక్రవారం ఏసీబీ అధికారులు రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ భద్రయ్య వివరాలు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.... రేచపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించిన బిల్లులను చెల్లించాలని ఎడమల లక్ష్మా రెడ్డి అనే కాంట్రాక్టర్ గ్రామ కార్యదర్శి మార విజయలక్ష్మిని



కోరారు. రూ. 10 వేలు లంచంగా ఇస్తేనే బిల్లులు చెల్లిస్తామని ఆమె తేల్చి చెప్పారు. దీంతో మార్చి 17న బాధితుడు కరీంనగర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆఫీసులో రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా విజయలక్ష్మిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని డీఎస్పీ భద్రయ్య తెలిపారు. మార విజయలక్ష్మిని అదుపులోకి తీసుకుని మార్చి 25 శనివారం ఏసీబీ కోర్టులో ప్రవేశపెడతామని ఆయన వెల్లడించారు.

# శ్రీఆంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో
# అన్నదానం, బియ్యం, పండ్లు పంపిణీ

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** పట్టురి శ్రీనివాస్ సావిత్రి దంపతుల కుమారుడు పట్టురి సాయిరాం పుట్టినరోజు సందర్భంగా శ్రీ ఆంజనేయ సేవ సమితి తరపున జనగామ రైల్వే స్టేషన్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించి అనంతరం రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో 25 కిలోల బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,డాక్టర్ రాజమౌళి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోక్కుంట్ల ప్రవీణ్ పాల్గొని పంపిణీ చేశారు.



ఈ సందర్భంగా శ్రీ ఆంజనేయ సేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల సతీష్, కర్రె రాజశేఖర్ మాట్లాడుతూ.... పట్టురి సాయిరాం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ పట్టురి శ్రీనివాస్, కరోనా సమయంలో ఎంతో మంది పేద ప్రజలకు అన్నదానాలు, బియ్యం పంపిణీ, పేద పిల్లలకు బట్టలు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కీసర దిలీప్ రెడ్డి, శివకుమార్, మహేశ్వరం, శ్రీనివాస్, వట్నాల రామకృష్ణ, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎదురుదాడి రాజకీయాల్లో అధికార పార్టీలు!

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ వాతావరణం క్రమంగా ఉద్రిక్తంగా మారుతోంది. విపక్షాలను అణచి వేయడం అన్న ఏకైక సూత్రం ఆధారంగా రాజకీయాలను నెరపుతున్నారు. అధికారంలో ఉన్న వైసిపి, బిఆర్ఎస్‌లు సమస్యల మూలాలను గుర్తించే బదులు ఎదురుదాడి రాజకీయాలను చేస్తున్నారు. దీంతో నష్టపోయేది తామే అన్న విషయాన్ని గుర్తించడం లేదు. మండలి ఎన్నికల్లో ఎపిలో టిడిపి ఆధిక్యత చాటింది. నాలుగు సీట్లను గెల్చుకుని అధికార వైసిపికి సవాల్ విసిరింది. దీనివల్ల ఇప్పటికిప్పుడు వైసిపికి వచ్చిన నష్టం లేకపోవచ్చు. కానీ ప్రజల్లో టిడిపికి అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న విషయాన్ని గుర్తించి మసలుకుంటే మంచిది. ప్రజల్లో వివిధ అంశాలు కావచ్చు..సమస్యలపై అసంతృప్తి గూడుకట్టుకుని ఉంది. కానీ వీటిని అధికారంలో ఉన్న పార్టీలు గుర్తించడం లేదు. రాజకీయాల్లో ఎదురుదాడి, విమర్శలను ఎల్లవేళలా ట్రంప్ కార్డుగా వాడలేం. క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి..వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తేనే ప్రజలు చేరువ అవుతారు. విశ్వాసం పెంచుకుంటారు. అంతే తప్ప విపక్షాలను ఎంత సమర్థంగా దూషించినా అది పనిచేయదు. ఇకపోతే తెలంగాణలో కూడా అధికార బిఆర్ఎస్ కోరి సమస్యలు సృష్టించు కుంటోంది. అనవసర కయ్యాలకు కాలుదువ్వుతోంది. ఎమ్మెల్సీ కవిత విషయంలో పీకల్లోతు కష్టాల్లో కూరుకుపోయింది. దాని నుంచి బయటపడే మార్గాలను వెతక్కుండా కేంద్రాన్ని నిందించడం ద్వారా ప్రజల్లో విశ్వాసం మాత్రం పొందలేమని గుర్తించడం లేదు. కవితకు తెలంగాణకు ముడిపెట్టడం కూడా మూర్ఖత్వం తప్ప మరోటి కాదు. కవిత తెలంగాణకు ప్రతినిధి కాదని గుర్తించాలి. నిజానికి ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ప్రజలలో అనేక రకాలైన అసంతృప్తులు ఉన్నా, వాటిని ప్రత్యామ్నాయంగా మలిచి పోరాడే రాజకీయ శక్తి ఏ ప్రతిపక్షానికీ లేదనే చెప్పాలి. అందుకే ఇంతకాలం ఇరు తెలుగు రాష్ట్రాల్లో అధికారపక్షానికి ఎదురులేనట్టే కనిపించింది. కానీ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని రుజువవుతోంది. రాజకీయాలు మలుపు తిరిగి ప్రభుత్వమే తనంతట తాను ఉచ్చు బిగించుకుంటోంది. తెలంగాణ, ఎపిల్లో సమస్యలు వేరైనా రాజకీయంగా రెండు అధికార పార్టీలు అవినీతి ఊబిలో కూరుకుపోతున్నాయి. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత లిక్కర్ స్కామ్‌లో నిందారోపణలు ఎదుర్కోవడం ప్రజల్లో తీవ్ర దుమారం చెలరేగుతోంది. విచారణ తతంగం కూడా ఉత్కంఠభరిత రాజకీయాలకు దారితీస్తోంది. సమస్య నుంచి బయటపడే బదులు అధికార బిజెపిపై ఎదురు దాడికి దిగడం ద్వారా బిఆర్ఎస్ నేతలు ప్రజల్లో చులకన అవుతున్నారు. ఈ క్రమంలో తాజాగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పపర్ల లీకేజీ వ్యవహారం రాజుకుంది. దీనిపైనా మంత్రి కెటిఆర్ ఎదురు దాడికి దిగి ప్రభుత్వం తప్పు లేదన్న ధోరణిలో మాట్లాడడం పలాయనవాదం తప్ప మరోటి కాదు. ఇది నిరుద్యోగుల జీవితాలతో ముడిపడివున్న వ్యవహారం. ఏదో రాష్ట్రంలో..ఎక్కడో కూడా ఇలాగే పేపర్లు లీక్ అయ్యాయని, గుజరాత్‌లోనూ లీక్ అయ్యాయని చెప్పడం ద్వారా అధికార




నేతలు అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. ప్రభుత్వపక్షం గానీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ నుంచి కూడా సమస్యను ఎదుర్కొనడంలో సమర్థత, సమయస్ఫూర్తి వ్యక్తం చేయడంలేదు. పైగా, ప్రభుత్వం కలవరపడుతున్నది. ఎదురవుతున్న సవాళ్లకు, విపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దీంతో ఏం చేయాలో తోచక విపక్ష నేతలకు నోటీసులు ఇవ్వడం..వారే పేపర్ లీకేజీకి బాధ్యులన్న లెవల్లో ప్రచారం చేసుకోవడం ద్వారా తమ అసమర్థతను మరింతగా నిరూపించు కుంటున్నారు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రజలంతా చైతన్యంగా ఆలోచిస్తారు. సమస్యల ఏమిటి.. ప్రభుత్వాలు ఏం సమాధానం చెబుతున్నాయని గమనిస్తారు. పరీక్షా పత్రాల లీకేజీ అన్నది అన్నింటిని మించిన సంక్షోభం. పరీక్షలు రాసి, ఎంపికయిన వారితో పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థుల సమస్య మాత్రమే కాదు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ దగ్గర నమోదయిన లక్షలాది ఉద్యోగార్థుల సమస్య ఇది. లక్షల మందిలో అగ్గి రాజేసిన సమస్య ఇలా లక్షలమంది వెనుక ఉన్న కుటుంబాలతో పాటు..వారిని కలుపుకుని లక్షల మంది కూడా తీవ్రంగా పరిశీలిస్తున్న సమస్యగా గుర్తించాలి. ఈ అంశం రాజకీయ అస్త్రంగా పదునెక్కుతున్నది. ప్రభుత్వాన్ని బోనులో నిలదీస్తున్నారు. కమిషన్ వ్యవహారంగా చూపుతూ.. ప్రభుత్వ ప్రమేయం లేదని చెప్పడం ద్వారా బాధ్యతల నుంచి ప్రభుత్వం తప్పించుకోజాలదు. సమస్యకు బాధ్యత వహించేది అధికారంలో ఉన్న రాజకీయ పార్టీయే అని ప్రజలు నమ్ముతున్నారు. అలా కాదని రేవంత్‌ను, బండి సంజయ్‌లను సిట్ ముందుకు రప్పించి చేసే తతంగం సమస్యలను తప్పించు కోవడానికి చేసే యత్నంగానే చూస్తారు. కవిత ఈడీ సమస్యకు ఇస్తున్న ప్రాధాన్యం పబ్లిక్ సర్వీస్ కమిషన్ సమస్యకు అధికార పార్టీ ఇవ్వడం లేదు. ఇది గూడా ప్రజలు బాగా గమనిస్తున్నారు. అందుకే తెలంగాణలో పరీక్షాపత్రాల లీక్ , కవిత లిక్కర్ స్కామ్ వ్యవహారం ప్రతిపక్షాలకు దొరికిన ఆయుధంగా చూడాలి. అధికార పార్టీపైన, కుటుంబ పాలనపైనా విమర్శలకు దిగుతున్న విపక్షాలు తమ గొంతును పెంచుతున్నారు. బిఆర్ఎస్‌కు సాటి లేదన్న తీరులో సాగుతున్న సమయంలో ఈ రెండు అంశాలు ప్రధానంగా ప్రజల్లో నానుతున్నాయి. ఎపిలో కూడా మండలి ఫలితాలు టిడిపికి బూస్ట్ ఇచ్చాయి. చంద్రబాబు నాయుడు పని అయిపోయిందని ఏదో అవినీతి కేసును అంటగట్టినంత మాత్రాన జగన్ తనకున్న మచ్చ నుంచి ప్రజల దృష్టిని మరల్చలేరు. ఇప్పటికే అనేక సమస్యలపై పోరాడుతున్నారు.

అమరావతి రాజధాని మొదలు పోలవరం, విశాఖ ఉక్కు, ప్రత్యేక హోదా, చెత్తపన్ను, ఉద్యోగుల ఆందోళన, ఆందోళనలను అణచివేసే జీవో నంబర్ వన్ తదితరాలన్నీ కూడా అధికార వైసిపికి చుట్టు కుంటున్నాయి. అందుకే ఈ మధ్య కాలంలో రెండు రాష్ట్రాల్లో టిడిపి,కాంగ్రెస్, బిజెపిలు పోటాపోటీగా ఉద్యమ కార్యాచరణ చేపడుతున్నాయి. ప్రభుత్వ వైఫల్యాలు, క్షేత్రస్థాయిలో విపరీతంగా ఉన్న అవినీతి, ధరణిని ఆశ్ర యించి చెలరేగుతున్న రాజకీయ కబ్జాదారుల దౌర్జన్యాలు బిఆర్ఎస్‌కు పరీక్ష పెడుతున్నాయి. కేంద్రప్రభుత్వం కక్షసాధింపుతో ఉన్నదన్న కారణంగా రాష్ట్ర సమస్యల నుంచి బిఆర్ఎస్ తప్పించుకోలేదు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## ఆహార సంపాదన

అది ఎండాకాలం. అప్పుడే తెల్లవారింది. ఒక చీమ ఆహారం కొరకై బయలుదేరింది .దానికి దారిలో ఒక ఈగ కలిసి ఈ చీమతో " ఏం చీమా! ఎక్కడికి వెళ్తున్నావేంటి ?"అని ప్రశ్నించింది .అప్పుడు ఆ చీమ "ఎక్కడికి ఏమిటి? నా పొట్ట తిప్పలుకు నేను వెళుతున్నాను. నేను శ్రమపడి ఆహారాన్ని సంపాదించుకోకుంటే నాకు ఎవరు పెడతారు?" అని అంది. "అయితే నీ వెంబడి నేను రానా!" అని అడిగింది ఈగ. " రా! నిన్ను నేను ఎందుకు వద్దంటాను? కానీ ఒక్క మాట. నీవు నా పదార్థాలపై మాత్రం వాలకు. నీకు పుణ్యం ఉంటుంది. అదే నీవు నాకు చేసే ఈ చిన్ని ఉపకారం



"అని అంది చీమ. "సరేనంది"ఈగ.

చీమకు పాటలు బాగా వచ్చు. అది శారీరఅప్పుడు చీమ" అయ్యో! నేను పాటను పాడుతున్నాను .అంతే! ఈ పాట పాడుకుంటూ వెళితే నాకు శ్రమ తెలియదు .అందువల్లనే పాటను పాడాను గాని నీ గురించి నేను అడగలేదు " అని అంది.

అప్పుడు అక్కడే ఉన్న ఆ చిలుక తల్లి "బుజ్జీ!నీవు పెద్దగా అయ్యావు. నీవు కూడా ఆహారాన్ని సంపాదించుకొని రా! సోమరితనం పనికిరాదు. మన కంటే చిన్నదైన ఆ చీమను, దాని శ్రమను చూసి నీవు నేర్చుకో ! "అని అంది .అప్పుడు ఆ పిల్ల చిలుక " ఛీ! ఛీ! ఈ చీమ వల్లనే నాకు ఈ కష్టం వచ్చింది" అని అనుకొంది. అయినా అది పైకి అనకుండా "అలాగే అమ్మా! నీవు ఇక్కడే ఉండు. నేను ఆహారానికై వెళుతున్నాను "అని అంటూ అది వెళ్లి పోయింది.

ఆ తర్వాత చీమ, ఈగ కలసి కొద్ది దూరం నడిచిన తర్వాత ఈగకు కాళ్ళు నెప్పి అనిపించి" చీమా! నేను ఇక్కడే ఉండనా" అని అడిగింది .అప్పుడు చీమ " ఛీ! ఛీ! నీవు సోమరిలాగా ఉన్నావే! ఆ చిలుక తన బిడ్డను కూడా శ్రమపడి ఆహారాన్ని సంపాదించుకొమ్మని పంపించింది .నిన్ను ఇక్కడ ఎవరూ ఉంచుకొని ఆహారం పెడతారు? పద !"అని అంది .అందుకు ఈగ సరేనంది.

అవి మరికొద్ది దూరం వెళ్లిన తర్వాత ఆ చీమ "మేక పిల్ల! మేక పిల్ల !ఏడనున్నవే "అని పాడసాగింది. అప్పుడు అక్కడే ఉన్న మేక పిల్ల "ఈడనున్నాను" అని బదులు ఇచ్చింది . అప్పుడు చీమ "అయ్యో !నేను నిన్ను అడగలేదు. నేను శ్రమ మరచిపోవడానికి పాటను పాడుతున్నాను. అంతే!"అని అంది.

దాని మాటలు విన్న మేక ఆ బుజ్జి మేకతో "ఓ బుజ్జీ! నీవు పెద్దగా అయినావు. ఈరోజు నేను నిన్ను నా వెంబడి తీసుకొని వెళ్ళను. ఆ చిన్న చీమను చూసి నీవు నేర్చుకో! నీకు కష్టపడి ఆహారాన్ని సంపాదించుకోవడం అలవాటు కావాలి. ఈ దగ్గరలోనే చక్కని తుమ్మ చెట్లు కొన్ని ఉన్నాయి. వాటి కాయలు, ఆకులు తిని రా !"అని అంది. అప్పుడు బుజ్జిమేక "ఛీ! ఛీ! ఈ చీమ వల్లనే నాకు కష్టాలు మొదలయ్యాయి. మా అమ్మ ఎప్పుడు నన్ను వెంట తీసుకొని వెళ్ళేది. ఈరోజు ఈ చీమను చూసి నన్ను ఒంటరిగా వెళ్లమంటున్నది" అని అనుకొంది. తర్వాత అది అమ్మకు ఎదురు చెప్పకుండా "అమ్మా! అలాగే !నీవు అన్నట్లే వెళ్తాను. నీవు ఇక ఉండు" అని అంది.

ఆ మాట విన్న ఈగకు" నీవు, ఈగ ఉండు" అని వినపడింది. అప్పుడు అది "అదిగో చీమా! ఈ బుజ్జి మేక నా పేరును పిలిచి ఉండమంటున్నది.' నీవు ,ఈగ ఉండు ' అని తన తల్లికి చెప్పింది. ఇక్కడ ఉండిపోనా చీమా "అని అడిగింది. " అయ్యో! నీకు సరిగా వినపడలేదు .'అది నీవు ఇక ఉండు ' అని మాత్రమే అంది. సరిగా విను. సోమరి తనమే నీకు ఎక్కువ" అని చీవాట్లు పెట్టింది .అప్పుడు ఈగ "ఓహో! అలాగా !అయినా ఇంకా ఎంత దూరం పోవాలి ?"అని అడిగింది ఈగ. అప్పుడు చీమ "ఏం !అప్పుడే నీకు కాళ్ళు నెప్పి పుడుతున్నాయా !కాసేపు ఎగురు! నీకు దేవుడు ఆ రెక్కలు కూడా ఇచ్చాడు కదా!" అని అంది. ఈగ సరేనంది.

మళ్లీ కొద్ది దూరం అవి వెళ్ళేసరికి చీమ హుషారు కొరకై "కుక్కపిల్ల! కుక్కపిల్ల !ఏడనున్నవే" అని పాడటం మొదలు పెట్టింది .అది విన్న కుక్క పిల్ల " భౌ! భౌ!"మని మొరగసాగింది. అప్పుడు చీమ "నీవు దొంగలను చూసి మొరగాలి కాని శ్రమజీవులను చూసి కాదు. నీ బుద్ధిని పోనిచ్చుకున్నావు కాదు" అని అంది .

అది విన్న తల్లికుక్క తన బిడ్డను మందలించి" అదిగో! ఆ చీమను, ఈగను చూడండి. ఆహారం కొరకు అవి ఎంత శ్రమపడి నడుస్తున్నాయో! మీరు పెద్దగా అయ్యారు. ఇక వెళ్లి మీ ఆహార సంపాదించుకోండి!" అని తన బిడ్డలతో అంది. కుక్కపిల్లలు సరేనన్నాయి. అవి చీమను నిందించి వెళ్ళిపోయాయి.

ఆ తర్వాత చీమ,ఈగ తమ ఆహారాన్ని సంపాదించుకొని తిరిగి వచ్చే సమయంలో తల్లి కుక్క ,తల్లి మేక ,తల్లి చిలుక దానికి ధన్యవాదాలను తెలిపాయి. తర్వాత అవి చీమతో "మా బిడ్డలకు నీవు శ్రమ పడడం నేర్పావు. నీవల్లనే అవి సోమరితనాన్ని వీడి శ్రమ పడడం నేర్చుకొని సొంతంగా ఆహారాన్ని సంపాదించుకుంటున్నాయి" అని అన్నాయి.

చీమ సంతోషించి" మీ బిడ్డలకు నేను నేర్పడం ఏమిటి? మీ తల్లుల గొప్పదనం వల్లనే అవి సొంతంగా శ్రమపడి ఆహారాన్ని సంపాదించడం నేర్చుకున్నాయి "అని అంది. అప్పుడు ఈగ "నేను కూడా నా పిల్లలకు శ్రమ పడడం నేర్పుతాను" అని అంది. " సరే అలాగే నేర్పు! కానీ కాళ్లు నెప్పి పుట్టాయి అని మాత్రం వాటితో అనకు.' ఇక ' అని అంటే ఈగ అని మాత్రం అనుకోకు "అని నవ్వుతూ అంది. సరేనంది ఈగ.

– సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి, 9908554535

# సాటిలేని మేటి సంపాదకులు చలపతిరావు

మానికొండ చలపతిరావు (1908 –1983) పత్రికా రచయిత, సంపాదకుడు, గ్రంథకర్త, సాహితీవేత్త, మానవతా వాది. నిర్భయమైన, నిష్పాక్షికమైన

శక్తి వంతమైన, పాఠకులను ఎంతగానో ఆకట్టుకునే రచనలకు చలపతి రావు, భారత దేశంలోనే ఇంగ్లీష్ జర్నలిజంలో గొప్ప సంపాదకులుగా మిగిలి పోయారు. భారతదేశ ప్రభుత్వం ప్రెస్ కమిషన్



(Press Commission) ఏర్పాటు చేయడానికి ఆయనే ప్రధాన కారకులు.

మానికొండ చలపతి రావు1908 సంవత్సరంలో విశాఖపట్నంలో జన్మించారు. బాల్యం నుండి ఆయన జర్నలిస్టు కావాలని అనుకోలేదు. అయితే వార్తా పత్రిక లను మొదటి నుండి చివరి వరకు ఆసాంతం ఇష్టంగా చదివే అలవాటు చేసుకున్నారు.

ఎం.ఏ., బి.ఎల్. పట్టాలను పొంది కొంతకాలం న్యాయవాదిగా పని చేశారు. ఆయన విశాఖ పట్నంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ అధ్యక్షతన "ఎథేనియం" అనే పేరుతో సాహిత్య సాంస్కృతిక సంస్థను నెలకొల్పి తాను కార్యదర్శిగా పనిచేశారు. తర్వాత "పీపుల్స్ వాయిస్", "వీక్ ఎండ్", "హిందూస్థాన్ టైమ్స్" పత్రికలలో వేర్వేరు కాలాలలో సహాయ సంపాదకులుగా పనిచేశారు.

జవహర్‌లాల్ నెహ్రూ 1938 లో స్థాపించారు. జవహర్ లాల్ నెహ్రూ 1938 లో లక్నో నుండి ప్రారంభించిన "నేషనల్ హెరాల్డ్" దినపత్రికకు చలపతి రావు ను సహాయ సంపాదకునిగా నియమించారు.

### మార్చి 25...మానికొండ చలపతిరావు వర్ధంతి

అయన చిత్తశుద్ధితో, అంకిత భావంతో, రాజీ లేని, ఒత్తిళ్ళకు లొంగని శక్తివంతమైన సంపాదకీయాలు, వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, అతి తక్కువ మంది ఆయన అనుసరించిన పదబంధాలను, భాషపై పట్టును కలిగి ఉండేవారు. నేషనల్ హెరాల్డ్ మూసి వేయడం ద్వారా ది హిందూస్తాన్ టైమ్స్‌లో అసిస్టెంట్ ఎడిటర్‌గా పని చేయడానికి ముందు స్వాతంత్ర్య పోరాటంలో ప్రెస్ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు.

1946లో అప్పటి ప్రభుత్వం మూసివేసిన తరువాత తిరిగి తెరిచినప్పుడు ఆయన నేషనల్ హెరాల్డ్ ఆఫ్ లక్నోకు సంపాదకులు అయ్యాడు. అదే పత్రికకు సంపాదకులుగా 1946 నుండి 1978 వరకు కొనసాగి నెహ్రూకు సన్నిహిత మిత్రుడై భారత దేశం లోని ప్రముఖ పత్రికా సంపాదకులుగా పేరుపొందారు.

శక్తివంతమైన సంపాదకీయాలు మరియు వ్యాసాలు రాశారు. దేశంలో కొద్దిమంది జర్నలిస్టులు మాత్రమే అటువంటి శక్తితో వ్రాయ గలిగారు, తక్కువ మంది ఆ పదబంధాన్ని కలిగి ఉండేవారు.

యునెస్కో ప్రెస్ నిపుణుల కమిటీలో సభ్యుడిగా పని చేశారు. ఆయన 1955లో యుఎస్ ఎస్ఆర్, పోలాండ్ మరియు యుగోస్లేవియాలో పర్యటించిన జవహర్ లాల్ నెహ్రూతో కలిసి వచ్చిన ఇండియన్ ప్రెస్ ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించారు. 1958 లో, ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. చలపతి రావు ఇంటర్నేషనల్ ప్రెస్ ఇన్స్టిట్యూట్ ఇనిషియేటింగ్ కమిటీ సభ్యులు కూడా. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (Indian Fedration of Working Journalists) అనే సంస్థను వ్యవస్థీకరించి దానికి మొదటి అధ్యక్షులై, ఆ సంస్థను 1950 నుండి 1955 వరకు ట్రేడ్ యూనియన్ పద్ధతిలో నడిపి దేశంలోని పత్రికా రచయితలకు మేలైన స్థితిగతులను కల్పించడానికి ఎంతగానో పాటు పడ్డారు. 1952 లో చైనాకు భారత ప్రభుత్వ గుడ్విల్ మిషన్ సభ్యులు.

ఆయన జవహర్ లాల్ నెహ్రూ, గోవింద వల్లభ పంత్ ల జీవిత్ర చరిత్రలను ఆంగ్లంలో రచించారు. ది ప్రెస్ ఇన్ ఇండియా (The Press in India) అనేది ఆయన ప్రసిద్ధిచెందిన గ్రంథం.

ఆయన1983 మార్చి 25 తేదీన పరమ పదించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# ఇంట గెలవలేక రచ్చ కెక్కుతున్నారు

సభలో మాట్లాడాల్సిన అంశాలు బయటా, బయట మాట్లాడా ల్సిన విషయాలు సభలో మాట్లాడటం ప్రజా స్వామ్యానికి ఏమాత్రం గౌరవప్రదం కాదు. కానీ, దుర దృష్టవశాత్తు మన పార్లమెంటులో,వివిధ రాష్ట్రాల శాసనసభల్లో పరిస్థితి అలాగే ఉంది.ఇందుకు రాజకీయ పార్టీలదే బాధ్యత అని అంటే ఎంత మాత్రం అసత్యం కాదు. కళ్ళెదుట కనిపిస్తున్న సత్యం. పార్లమెంటు సమా వేశాలు ప్రారంభమైన తర్వాత తాము మాట్లాడేందుకు వీలు లేకుండా అధికారపక్ష సభ్యులు అదే పనిగా అడ్డు పడ్డారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించగా,సభా నిబంధన లను గాలికి వదిలేసి ప్రతిపక్ష




సభ్యులు ప్రభుత్వంపై విరుచుకుని పడటం వల్లనే సభలు వాయిదా పడుతున్నాయని అధికార పక్ష సభ్యులు వాదిస్తున్నారు. విత్తు ముందా? చెట్టు ముందా అన్న సంశయం ప్రకారం ఆలోచిస్తే రెండూ వాస్తవమేననిపిస్తోంది. ప్రధానమం త్రి నరేంద్రమోడీ సభలో వివరణ ఇచ్చి ఉంటే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదన్నది రాజ్యాంగ నిపుణుల అభిప్రాయం. ప్రతిపక్షాలు లేవనెత్తుతున్న హిండెన్‌బర్గ్ నివేదికను ప్రతిపక్షాలు సభలో ప్రస్తావించ కూడదంటే మరి ఎక్కడ ప్రస్తావించాలి.ఈ నివేదికపై ప్రభుత్వం అధికారికమైన వివరణ ఇస్తే పరిస్థితి ఇంతవరకూ వచ్చి ఉండేది కాదు.కానీ, ఇరు పక్షాలు పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటుంటే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటోంది. నిజానికి ఇది ప్రభుత్వ ప్రతిష్టకు సంబంధించిన అంశం. ఇంకా చెప్పాలంటే దేశ ప్రతిష్టకు సంబంధించిన అంశం. దీనిపై ప్రభుత్వం కిమ్మన్నాస్తిగా ఊరుకుంటే, ఎవరికితో చింది వారు ఎక్కడపడితే అక్కడ మాట్లాడతారు.

దాన్నిఎవరైనాఎలా తప్పు పడతారు. రాహుల్ గాంధీ మన అంతర్గత విషయాలను లండన్‌లో ప్రస్తావించి మహాపరాథం చేశారని అధికారపక్షం ఆరోపిస్తున్నది. హిండెన్‌బర్గ్ అమెరికాకి చెందిన సంస్థ. ఆ సంస్థ తన నివేదికలో మనదేశానికి చెందిన కార్పొరేట్ దిగ్గజమైన గౌతమ్‌అదానీ జాతీయ వాదం ముసుగులో స్టాక్ మార్కెట్ వ్యాపారంలో అక్రమాలకు పాల్పడినట్టు బహిరంగంగానే ఆరోపించింది. ఈ ఆరోపణను అదానీ కానీ, ప్రభుత్వం కానీ నేరుగా ఖండించలేదు. దీనిపై పార్లమెంటులో చర్చించాలని రాహుల్ గాంధీ పట్టుబడి తే ఆయనకు అవకాశం ఇవ్వలేదు. పార్లమెంటు తొలివిడ త బడ్జెట్ సమావేశాల్లో ఎంత ప్రయత్నించినా తనకు అవకాశం రాకపోవడంతో లండన్ పర్యటన సందర్భంగా ఆయన ఇదే అంశాన్ని ప్రస్తావించారు.

పార్లమెంటు ఉభయ సభల అధిపతులు ఈ అంశంపై గొడవను సర్దు మణిగేట్టు చేయడానికి ప్రయత్నించకుండా, పదే పదే సభలను వాయిదాలు వేయడంతో ప్రతిపక్షాలు మరింత రెచ్చిపోయాయి. ప్రభుత్వం నుంచి సరైన రీతిలో స్పంద న లేకపోవడంతో రాహుల్ గాంధీ అదానీకీ, ప్రధాని నరేంద్రమోడీకీ మైత్రి కారణంగా మాట్లాడలేక పోతు న్నారంటూ ఆరోపించారు.రాహుల్ ఆరోపణను ఖండి స్తూనైనా ప్రధాని సమాధానమిచ్చి ఉండాల్సింది. తమ పార్టీ ఎంపీలనే బరిలోకి విడిచి పెట్టడం వల్ల కాంగ్రెస్ వాదులు అవమానంగా భావిస్తూ వచ్చారు. ప్రధానమం త్రి సభా నాయకునిగా సభలో స్పష్టమైన ప్రకటన చేయడం ప్రతిపక్షానికి ఎంత గౌరవమో, ప్రజలకు అంత జవాబుదారీ అవుతుంది. ఈ విషయాన్ని మోడీ పాటించడం లేదన్న అభిప్రాయం అందరిలో ఉంది. ఈ ఒక్క విషయంలోనే కాకుండా ఆయన ఇంతవరకూ ప్రతిపక్షా న్ని ఖాతరు చేయడం లేదన్న అభిప్రాయమూ ఉంది.

ప్రతిపక్షం సంఖ్యాబలాన్ని బట్టి కాకుండా, సంబంధిత అంశాల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని స్పందించడం ప్రధాని బాధ్యత.ప్రతిపక్షాలకు కాకుండా తాను ప్రజలకు జవాబుదారీ అన్న విషయాన్ని ఆయన నిరంతరందృష్టి లో ఉంచుకోవాలి. అదానీ వ్యవహారంపై ప్రశ్నిస్తే, ఐటి, ఈడీదాడుల వల్ల ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రభుత్వంపై దాడి చేస్తున్నాయని మోడీ అనడంఏపాటి న్యాయమో ఆయనే చెప్పాలి. రాహుల్ గాంధీ,ఆయన పార్టీ సభ్యుల సంగతి అలా ఉంచి, అదానీ వ్యవహారంలో ఏంజరిగిం దో, హిండెన్‌బర్గ్ అంత తీవ్రమైన ఆరోపణ ఎందుకు చేసిందో తెలుసుకోవాలన్న ఆత్రుత ప్రజల్లో ఉంది. మనదేశానికి చెందిన ఒక కార్పొరేట్ అధిపతిపై ఒక విదేశీ సంస్థ ఇంత తీవ్రంగా అభిశంసించే ధోరణిలో వ్యాఖ్యలు చేయడం ఇదే ప్రథమం. పైగా, జాతీయవాదం ముసుగు లో అక్రమాలు చేస్తున్నారంటూ ఆ సంస్థ ఆరోపించడం ముమ్మాటికీ అభిశంసించడమే.

ఇంత తీవ్రమైన విషయాన్ని తేలిగ్గా తీసుకోవడం ప్రభుత్వానికి న్యాయం కాదు. ఇది కేవలం ప్రభుత్వమూ, ప్రతిపక్షాలకు సంబం ధించిన అంశం కాదు. దేశ ప్రతిష్టకు సంబంధించిన అంశం.

దీనిపైఇప్పటికైనా స్పందించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ముఖ్యంగా, ప్రధానమంత్రిపై ఉంది. ఈ విషయాన్ని ప్రధానమంత్రి వ్యక్తిగతంగా తీసుకోకూడ దు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.

# రాహూల్‌పై కక్షసాధింపేనా?

పార్లమెంటు సభ్యుడిగా రాహూల్ గాంధీపై లోక్ సభ స్పీకర్ అనర్హత వేటు పడింది. గుజరాత్ లోని సూరత్ కోర్టు ఇచ్చిన తీర్పు ఆధారంగా లోక్ సభ సెక్రటేరియట్ అనర్హత వేటు నిర్ణయం తీసుకుంది. లోక్ సభ స్పీకర్ సెక్రటేరియట్ తీసుకున్న నిర్ణయం చూస్తుంటే రాహూల్ పై కక్షసాధింపు చర్యలుగానే అనిపిస్తోంది. నరేంద్రమోడీని 2019 ఎన్నికల సమయంలో రాహూల్ తీవ్రంగా విమర్శించారు. కర్నాటక ఎన్నికల ప్రచారంలో రాహూల్ మాట్లాడుతు దొంగలందరికీ మోడీ ఇంటిపేరే ఎందుకుంటుందని తీవ్రంగా ప్రశ్నించారు.

ఈ విషయమై రాహూల్ పై గుజరాత్ లోని బీజేపీ ఎంఎల్ఏ దాఖలుచేసిన కేసును సూరత్ కోర్టు విచారించింది. ఈ కేసు విచారణలో కోర్టు రాహూల్ కు రెండేళ్ళు జైలుశిక్షను విధించింది. ఇక్కడ గమనించాల్సిందేమంటే రెండేళ్ళ జైలుశిక్షను విధించిన కోర్టే పై కోర్టులో అప్పీలు చేసుకునేందుకు నెల రోజులు గడువిచ్చింది. అంటే రాహూల్ కు విధించిన రెండేళ్ళ శిక్షను సూరత్ కోర్టే నెలరోజులు సస్పెన్షన్లో ఉంచినట్లు లెక్క.

జైలుశిక్ష విధించిన సూరత్ కోర్టే నెలరోజులు గడువిచ్చినపుడు లోక్ సభ సెక్రటేరియట్ మాత్రం రాహూల్ ను ఎంపీగా అనర్హత వేటు వేయటంలో ఎందుకింత స్పీడుగా యాక్ట్ చేసిందో అర్ధంకావటంలేదు.

జైలుశిక్ష అమలైన తర్వాత లోక్ సభ అనర్హత వేటు విషయాన్ని ఆలోచించచ్చు. కానీ రాహూల్ గుజరాత్ హైకోర్టులో అప్పీలు చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. అంటే సూరత్ కోర్టు విధించిన శిక్ష ఫైనల్ కాదు. గుజరాత్ హైకోర్టు ఆ తర్వాత సుప్రింకోర్టులో అప్పీలు చేసుకునేందుకు రాహూల్ కు అవకాశముంది.

కోర్టు ప్రొసీజర్ అంతా అయిన తర్వాత మాత్రమే లోక్ సభ సెక్రటేరియట్



రంగంలోకి దిగుతుంది. అయితే రాహూల్ విషయంలో ఆగమేఘల మీద అవసరం లేకపోయినా రాహూల్ పై అనర్హత వేటు వేయటమే విచిత్రంగా ఉంది. అంటే రాహూల్ పై ఎప్పుడెప్పుడు అనర్హత వేటు వేద్దామా అని స్పీకర్ ఎదురుచూస్తున్నట్లుగా అనుమానాలు పెరిగిపోతున్నాయి.

ఎలాగైనా లోక్ సభ నుండి రాహూల్ ను బయటకు పంపిచ్చేద్దామని నరేంద్రమోడీ అమిత్ షా తదితరులు ఎదురు చూస్తున్నట్లున్నారు. సూరత్ కోర్టు తీర్పు అమల్లోకి రాకపోయినా వీళ్ళు మాత్రం తీర్పును సాకుగా చూపించి అనర్హత వేటు వేయటమే ఆశ్చర్యంగా ఉంది.

# ఇక ప్రత్యక్ష పోరాటంతో ప్రజల్లోకి వెళతాం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు
### మండిపడ్డ తెలంగాణ కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడంపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కక్ష రాజకీయాలకు పరాకాష్ట అని పార్టీ తెలంగాణ ఇన్‌ఛార్జీ ఠాక్రే అన్నారు. ఇలాంటి చర్యలు కాంగ్రెస్ పోరాటాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. తామంతా ఇక ప్రజా క్షేత్రంలో పోరాడు తామని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజాస్వామ్యవాదులంతా పోరాడాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ చర్యపై రేవంత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. కక్ష సాధింపులతో దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సీతక్క,జగ్గారెడ్డి తదితరులు ఆరోపించారు. మోదీ ప్రభుత్వ దోపిడీని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని వారు స్పష్టం చేశారు. అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్నది ఎంత వాస్తవమో.. ఈ దేశం కోసం, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ గొంతు నొక్కి ఆయన్ను ఆపాలేరన్నది కూడా అంతే వాస్తవమన్నారు.

ఇలాంటి కేసులు, బెదిరింపులకే కాదు ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాటం చేసిన కుటుంబం వాళ్లదని సీతక్క గుర్తు చేశారు. మహిళలపై అత్యాచారాలు, దాడులకు పాల్పడుతున్నారని ప్రశ్నిస్తే రాహుల్ గాంధీకి నోటీసులు ఇచ్చారన్నారు. మోదీ అన్న పేరున్న వాళ్లకు దురదృష్టమో, అదృష్టమో.. ఎందుకు వచ్చింది ఈ దుస్థితి అని అంటే.. రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించారు. ఎంపీగా అనర్హత వేటు వేయించారని మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను చూసి మోదీ ప్రభుత్వం ఎందుకంత బయపడుతోందని జగ్గారెడ్డి ప్రశ్నించారు. మొన్న బీబీసీ, నిన్న హిండెన్ బర్గ్, నేడు రాహుల్ గాంధీ.. ఇలా ఎవరు ప్రశ్నిస్తే వారిపై దాడులు చేస్తున్నారని



ఆరోపించారు. దేశం కోసం పోరాటం చేసి, ఏళ్ల తరబడి జైలు జీవితాలు అనుభవించిన కుటుంబాలు వారివని తెలిపారు. వారికున్న సొంత ఆస్తులను, వేల కోట్ల రూపాయిలు దేశం కోసం దారపోశారన్నారు. దివంగత ప్రధానులు ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 30 ఏళ్లు గడుస్తున్నా ప్రధాని స్థానంలో గాంధీ కుటుంబ సభ్యులు కూర్చోలేదన్నారు. సింగరేణి, బీహెచ్‌ఈఎల్ లాంటి సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వంలో నెలకొల్పికే.. బీజేపీ ప్రభుత్వం రైల్వేలు, ఎయిర్ పోర్టులు, షిప్పింగు యార్డులను అదానీ లాంటి వారికి దోచిపెడుతున్నారన్నారు. మోదీ దోచుకుంటుంటే అడ్డుకుంటున్న రాహుల్ గాంధీ గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ భారత్ జోడోను అడ్డుకునే ప్రయత్నం చేశారని.. లండన్‌లో మాట్లాడిన మాటలను వక్రీకరించే ప్రయత్నం చేసి విఫలం అయ్యారన్నారు. మహిళలపై అత్యాచారాలు, దాడులు జరుగుతున్నాయంటే నోటీసులు ఇచ్చారని.. ఇప్పుడు ఏకంగా న్యాయస్థానాన్ని మ్యానేజ్ చేసి రాహుల్ గాంధీకి శిక్షపడేలా చేసి ఎంపీగా అనర్హత వేటు వేయించారని సీతక్క ఆరోపించారు.

ఇవాళ కోర్టులంటే మాకు గౌరవం ఉంది. కానీ బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కోర్టులు, ఎలక్షన్ కమిషన్లు, ఈడీలు, ఐటీలు, సీబీఐలను తమ గుప్పిట్లో పెట్టుకుని.. తీర్పును ఆయా సంస్థల ద్వారా ప్రభావితం చేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయిస్తున్నారు. రాహుల్ గాంధీ చెప్పిందేమన్న పెద్ద తప్పా.. మోదీ ప్రభుత్వ హయాంలో అదానీకి 12 లక్షల కోట్లు ఆస్తులు ఎలా వచ్చాయి. పాకిస్తాన్ కంటే మన ఆర్థిక వ్యవస్థ దిగజారిపోయిందని లోకం కోడై కూస్తుంది. ప్రభుత్వ రంగ వ్యవస్థలను ప్రజాస్వామ్యంలో ఖూనీ చేస్తున్నారు. దానికి ప్రత్యక్ష ఉదాహరణ రాహుల్ గాంధీపై కక్షసాధింపు చర్యేనని అంటూ మండిపడ్డారు.

## యాదాద్రిలో వసంత నవరాత్రోత్సవాలు

**యాదగిరిగుట్ట,మార్చి24(ప్రజామంటలు):** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం నుంచి శ్రీ సీతారామ చంద్రస్వామి వసంత నవరాత్రోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వచ్చే నెల 2 వ తేదీ వరకు జరుగనున్న ఉత్సవాలు అనుబంధ శివాలయంలో అత్యత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు వెల్లడించారు. ఉత్సవాలు తొలిరోజు శుక్రవారం శ్రీ సీతారామ హనుమత్ మూలమంత్ర జపాలు, దశశాంతి పంచాసూక్త పారాయణంతో అభిషేకాలు, ఆధ్యాత్మిక రామాయణ పారాయణం, అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు. ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు , అర్చకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్. గీత, అధికారులు, యాత్రికులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీని కించపరిచిన రాహుల్

### బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

**న్యూఢిల్లీ,మార్చి24(ప్రజామంటలు):** నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని, ఒక సామాజిక వర్గాన్ని కించపరిచేలా చేసిన వ్యాఖ్యలకు గాను కోర్టు శిక్ష విధించిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్



అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. నరేంద్ర మోదీనే కాకుండా ఓబీసీ సామాజిక వర్గాలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మోదీ ప్రధాని కావడాన్ని రాహుల్ గాంధీ, నెహ్రూ కుటుంబం జీర్ణించుకోలేక పోతోందని అన్నారు. రాహుల్ గాంధీ తక్షణమే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓబీసీ సామాజిక వర్గం ఆయనకు బుద్ధి చెబుతుందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం నరేంద్ర మోదీ అనేక చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఆయన కాలంలో అనేక మంది బీసీ నేతలకు కీలక పదవులు కట్టబెట్టారన్నారు. రాహుల్ గాంధీ కోర్టు తీర్పును శిరసావహించ కుండా వీధికెక్కి గొడవ చేస్తున్నారని వ్యాఖ్యానించారు. మూడవ సారి నరేంద్ర మోదీ ప్రధాని కావడం ఖాయమని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

## ఎసిబి చిక్కిన లంచగొండి ఉద్యోగులు

### సంగారెడ్డి డిఇవో సహ వలలో పడ్డ మరో ఇద్దరు

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** ఎసిబికి ముగ్గురు ఉద్యోగులు చిక్కారు. లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. సంగారెడ్డి జిల్లా డీఈఓ రాజేష్ లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. డీఈఓ తోపాటు రామకృష్ణ అనే అసిస్టెంట్ కూడా ఏసీబీకి చిక్కాడు. సంగారెడ్డి పరధిలోని ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం తమ స్కూల్ కు ఎన్‌ఓసీ సర్టిఫికేట్ ఇవ్వాలని డీఈఓ రాజేష్ ను కోరారు. అయితే ఎన్‌ఓసీ ఇవ్వడానికి ఒప్పుకున్న.. డీఈఓ తనకు రూ.50 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడు.

దీంతో బాధితులు సంగారెడ్డి ఏసీబీ అధికారులను సంప్రదించారు. అధికారుల సూచనల మేరకు బాధితులు శుక్రవారం డీఈఓ ఆఫీసులో రూ.50 వేలు లంచం ఇస్తుండగా.. డీఈఓ రాజేష్ ను పట్టుకున్నారు.. కేసు నమోదు చేసి డీఈఓని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు శనివారం కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

ఇకపోతే లంచం తీసుకుంటూ ఓ పంచాయతీ కార్యదర్శి కూడా ఏసీబీకి చిక్కారు. జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి మార విజయలక్ష్మి, ఎడమల లక్ష్మా రెడ్డి అనే కాంట్రాక్టర్ నుండి రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా మార్చి 24న ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ మేరకు కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ భద్రయ్య వివరాలు వెల్లడించారు. రేచపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మించిన బిల్లులను చెల్లించాలని లక్ష్మారెడ్డి గ్రామ కార్యదర్శి విజయలక్ష్మిని కోరారు. రూ. 10 వేలు లంచంగా ఇస్తేనే బిల్లులు చెల్లిస్తామని తేల్చి చెప్పారు. దీంతో మార్చి 17న బాధితుడు కరీంనగర్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. వారి సూచనల మేరకు శుక్రవారం గ్రామ పంచాయతీ ఆఫీసులో రూ. 10 వేలు లంచం తీసుకుంటుండగా విజయలక్ష్మిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని డీఎస్పీ తెలిపారు. మార విజయలక్ష్మిని అదుపులోకి తీసుకుని శనివారం ఏసీబీ కోర్టులో ప్రవేశపెడతామని వెల్లడించారు.

## బిజెపికి ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయం

### గ్యాస్,పెట్రో ధరలపై ప్రజల ఆగ్రహం : మండిపడ్డ మంత్రి తలసాని

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** దేశం నుంచి తరిమి కొట్టే వరకు బీజేపీకి బుద్ధిరాదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పెరిగిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించడం ఖాయమని అన్నారు. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం అలవాటుచేసుకున్నారని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు ప్రభావం నిత్యావసరాలపై పడుతుందని తెలిపారు. ఇప్పటికే కరోనాతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని, పేదలు బ్రతకలేని





పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న మోదీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యాఖ్యలు చేశారు. రైతులంటే బీజేపీ చీదరించుకుం టోందన్నారు. గతంలో వరి వేయమని రెచ్చగొట్టిన బీజేపీ నేతలు వడ్లు ఎందుకు కొనలేదని ప్రశ్నించారు.

ప్రజలను ఇబ్బంది పెడుతున్న మోదీని, బీజేపీని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. దేశ ప్రజల కోసం ప్రధాని మోదీ ఒక్క సంక్షేమ కార్యక్రమం కూడా చేపట్టలేదని విమర్శించారు. టీఆర్ఎస్ చేసిన మంచి పనులు 150కిపైగా ఉన్నాయని చెప్పారు. ఎన్నికలైన వెంటనే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారని సీఎం కేసీఆర్ ఆనాడే చెప్పారని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి, ముబ్బడిగా ధరలు పెంచుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల కారణంగా ప్రజలను రోడ్లపైకి తీసుకువచ్చిందన్న ఆయన ప్రజలు ఆందోళనలో ఉన్నారు.. బీజేపీ నేతలు అనేక మాటలు చెబుతున్నారు.. కానీ, ధరల పై మాత్రం మాట్లాడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

పెద్ద, పెద్ద మాటలు మాట్లాడుతున్నారంటూ బండి సంజయ్‌పై మండిపడ్డ ఆయన దమ్ముంటే సమస్యలపై ప్రధాని మోడీని నిలదీయాలని అన్నారు. పేద ప్రజలకు మోడీ సర్కార్ ఏమి చేయలేదని విమర్శించిన మంత్రి..పెద్ద పెద్ద వాళ్లకు రుణమాఫీ చేసింది మోడీ సర్కార్ అని.. అంబానీ, ఆదానీలకు, దేశం విడిచివెళ్లిన విజయ్ మాల్యాకు మాత్రమే రుణమాఫీ జరిగిందంటూ ఎద్దేవా చేశారు.. ప్రజా ఉద్యమ నిర్మాణం పటిష్ఠంగా చేస్తే ఈ కేంద్ర సర్కార్ దిగివస్తుందని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం చేద్దామని సూచించారు. దమ్ముంటే పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని తలసాని డిమాండ్ చేశారు. 2014లో పెట్రోల్ ధర రూ.60 ఉండేదని, ఆరోజు క్రూడాయిల్ ధర ఇంకా చాలా తక్కువ ఉందని చెప్పారు. ఈ రోజు ముడిచమురు ధర తక్కువ ఉన్నప్పటికీ పెట్రోల్ ధరలు పెంచారని విమర్శించారు. ఆయిల్ సబ్సిడీలు ఎత్తివేసి రూ.23 లక్షల కోట్లు కూడబెట్టుకున్నారని తెలిపారు. డ్వాక్రా మహిళలు, రైతులకు ఒక్క రూపాయి రుణమాఫీ చేయలేదు కానీ.. రూ.11 లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలు మాఫీ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజా ఉద్యమాలకు మోదీ ప్రభుత్వం లొంగక తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు.

## బిజెపి కుట్ర రాజకీయాలు

### రాహుల్‌పై వేటకు నిరసనగా పొన్నం దీక్ష

**కరీంనగర్,మార్చి24(ప్రజామంటలు):** రాహుల్ గాంధీపై కుట్ర చేసి రెండేళ్లు జైలు శిక్ష పడే విధంగా బీజేపీ చేసిందంటూ శుక్రవారం కరీంనగర్ కోతి రాంపూర్ లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ దీక్ష చేపట్టారు. చట్టసభలకు అర్హత లేకుండా రాహుల్ గాంధీపై బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. నరేంద్ర మోడీ నియంతృత్వ



విధానాన్ని అంతం చేయాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. రాహుల్ కు శిక్ష వేసిన నిన్నటి రోజు ఓ చీకటి రోజు అన్నారు పొన్నం ప్రభాకర్. రాహుల్ గాంధీ ఎప్పుడో 2019లో ఎన్నికల ప్రచారంలో అన్న మాటను తప్పుపడుతూ ఇన్నేళ్ల తర్వాత శిక్షవేసి చట్టసభకు అర్హత లేని విధంగా చూడాలనే కుట్ర కనిపిస్తోందన్నారు. బీజేపీ పన్నిన కుట్రను దేశ ప్రజలు గుర్తించాలని పొన్నం ప్రభాకర్ కోరారు. అందుకే తాను మహాత్మా గాంధీ సాక్షిగా ఈ మౌన దీక్ష చేపడుతున్నాను వెల్లడించారు. మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని వ్యాఖ్యానించారు.

ప్రజాస్వామ్యం బ్రతికి ఉంటేనే ఈ దేశం ముందుకు నడవగలుగుతుందని చెప్పిన వ్యక్తి రాహుల్ అని తెలిపారు. నరేంద్ర మోడీ, అమిత్ షా ఇద్దరు కలిసి అదానీ, అంబానీ లాంటి బడా వ్యాపార వేత్తలకు ఈ దేశాన్ని అమ్మేస్తున్నారని ఆరోపించారు. ఈ వాస్తవాలను ధైర్యంగా చెప్పిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. నరేంద్ర మోడీ గురించి వాస్తవాలను తెలియజేసిన బిబిసి లాంటి ఛానల్ ను నిషేధించే పరిస్థితులు దేశంలో ఉన్నాయన్నారు. రాహుల్ కామెంట్లపై మోడీ అనే పేరున్న ఓ న్యాయవాది కేసు వేయడం వెనుక రాజకీయపరంగా కుట్ర ఉందని అభిప్రాయపడ్డారు పొన్నం ప్రభాకర్.

## విద్యుత్ ఉద్యోగులు ఛలో విద్యుత్ సౌధ

### డిమాండ్ల సాధన కోసం ఆందోళన
### ఖైరాతాబాద్ చౌరస్తాలో నిలిచిన ట్రాఫిక్

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** విద్యుత్ సౌధ ముందు తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ మహాధర్నాకు దిగారు. ధర్నాలో 30వేల మందికి పైగా ఉద్యోగులు పాల్గొన్నారు. పీఆర్సీతో పాటు 29 డిమాండ్లను పరిష్కరించాలంటూ ధర్నాకు దిగారు. ఈ క్రమంలోనే ఖైరతాబాద్, పంజాగుట్ట



మార్గం మూసివేశారు. దీంతో 4 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోయింది. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు వెల్లువెత్తాయి. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన 'ఛలో విద్యుత్ సౌధ' పిలుపునకు ఉద్యోగుల నుంచి విపరీతమైన స్పందన వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులంతా ఆందోళనలో పాల్గొన్నారు. ఇసుకేస్తే రాలనంతగా విద్యుత్ సౌధ ప్రాంతం జనంతో కిక్కిరిసిపోయింది. స్టాండింగ్ ఆర్డర్స్ రద్దు చేయాలని, వేతన సవరణ, ఆర్టిజన్ సమస్యలు, ఈపీఎఫ్ స్థానంలో జీపీఎఫ్ అమలు చేయాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల ధర్నాకు పలు రాజకీయ పార్టీలు సైతం మద్దతు తెలిపాయి. తమ సమస్యల పరిష్కారం కోరుతూ విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ సౌధాలో మహాధర్నా నిర్వహించారు. వేతన సవరణ, ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన ఛలో విద్యుత్ సౌధ పిలుపు మేరకు ఖైరతాబాద్‌లోని విద్యుత్ సౌధకు పెద్ద ఎత్తున ఉద్యోగులు తరలివచ్చారు.. సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరకంగా నినాదాలు చేశారు. విద్యుత్ ఉద్యోగుల ధర్నాతో విద్యుత్ సౌధా పరిసరాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఖైరతాబాద్ -పంజాగుట్ట రోడ్డుపై వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విద్యుత్ ఉద్యోగులను నిలువరించేందుకు పోలీసులు తీవ్రంగా ప్రయత్నించారు.



# సైబర్ నేరాల నియంత్రణలో ముందున్నాం

### నార్సింగ్ పోలీస్ స్టేషన్ ప్రారంభించిన హోంమంత్రి


**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** సైబర్ నేరాలు పెరుగుతుండటంతో వాటిని నియంత్రించేందుకు అధునాతన పోలీస్‌స్టేషన్లను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్ అలీ వెల్లడించారు. నేరాల నియంత్రణ కోసం అధునాత సౌకర్యాలు కల్పించి ప్రపంచంలోనే అత్యుత్తమ పోలీస్ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నామని వెల్లడించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని నార్సింగిలో నూతన పోలీస్‌స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హోంమంత్రి మాట్లాడారు. తెలంగాణ పోలీస్ వ్యవస్థ దేశంలోనే అత్యుత్తమ సేవలు అందిస్తుందని అన్నారు. ప్రపంచంలోనే జపాన్ పోలిసింగ్ మించిన స్థాయిలో తెలంగాణ పోలీసు వ్యవస్థను ఆధునీకరించామని తెలిపారు. రూ.580 కోట్ల నిధులతో దేశంలో ఎక్కడా లేనివిధంగా కమాండ్ కంట్రోల్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఉమ్మడి పాలనలో ఒకే ఒక్క కమిషనరేట్ ఉండగా నేడు తొమ్మిది కమిషనరేట్లను ఏర్పాటు చేశామన్నారు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టేందుకు దేశంలో ఎక్కడా లేనివిధంగా షీ టీంలు, షీ పోలీస్‌స్టేషన్లను ఏర్పాటు చేసి మహి ళలకు సంపూర్ణ భద్రత కల్పిస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా




పరిషత్ చైర్‌పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు గడ్డం రంజిత్‌రెడ్డి,పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ కోలేటి దామోదర్, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, సైబరాబాద్ సీపీ స్టిఫెన్ రవీంద్ర, ఐపీఎస్ అధికారులు అవినాష్ మహంతి, సాధన రష్మి పెరుమాల్,నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ దారుగుపల్లి రేఖయాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్, రాజేంద్రనగర్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి, నాగపూర్ణశ్రీనివాస్, శ్రీకాంత్‌రావు, ఏఎస్పైలు, పోలీసు సిబ్బంది

## తమ పార్టీకి పాలేరు కీలకం: తమ్మినేని

**ఖమ్మం,మార్చి24(ప్రజామంటలు):** పాలేరు నియోజకవర్గం తమకు మొదటి ప్రాధాన్యత అని పాలేరు నియోజకవర్గంలో సీపీఎం జన చైతన్య యాత్రలో తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. రేపటి నుంచి పాలేరులో నేనా..? మా బావ కందాళ ఉపేందర్ రెడ్డినా..? పోటీలో ఉండేది ఎవరు..? అని గ్రామాల్లో బాగా చర్చ నడుస్తుంది. బీఆర్ఎస్, సీపీఎం పొత్తులో భాగంగా సీటు మాకు కేటాయించినా.. ఉపేందర్ రెడ్డి అంతే




అంకితభావంతో పని చేస్తారు. ఉపేందర్ రెడ్డికి టికెట్ కేటాయిస్తే సీపీఎం పార్టీ కూడా సంపూర్ణ మద్దతు తెలుపుతుంది. ఒకవేళ ఉపేందర్ రెడ్డి పోటీలో ఉంటే సీపీఎం ప్రతి ఓటు ఆయనకే పడుతుంది' అని చెప్పారు. మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా సీపీఎం పోరాటం కొనసాగించాలని తమ్మినేని వీరభద్రం చెప్పారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు బీఆర్ఎస్, వామపక్షాల కూటమి గెలవబోతుంది అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చెప్పారు.

## బీజేపీ మహాధర్నాకు హైకోర్టు అనుమతి

### 500 మంది మించకుండా చూసుకోవాలి
### రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయరాదని ఆదేశం

**హైదరాబాద్,మార్చి24(ప్రజామంటలు):** బీజేపీ మహాధర్నాకు హైకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. షరతులతో కూడిన ధర్నాకు అనుమతి ఇచ్చినట్లు తెలంగాణ హైకోర్టు తెలిపింది. నేషనల్ బీజేపీ లీడర్స్, మంత్రులు ఎవరు వస్తున్నారో పోలీసులకు చెప్పాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. 500 మందితో





ధర్నా చేపట్టాలని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చెయ్యకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. ఎవ్వరైనా ఆలా ప్రవర్తిస్తే పోలీసులు చర్యలు తోసుకోవచ్చని హైకోర్టు తీర్పు ఇచ్చింది. బీజేపీ లంచ్ మోషన్ పిటిషన్ పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీపై నిరసనలు జరుగుతున్నాయని, రాజకీయ పార్టీలు సైతం నిరసనలు తెలిపే హక్కు ఉంటుందన న్యాయస్థానం వ్యాఖ్యానించింది. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ధర్నాచౌక్ వద్ద నిరసనలు తెలియజేస్తారని, ఒకవేళ ఒకవేళ ధర్నాచౌక్ వద్ద అనుమతి ఇవ్వకుంటే ఎక్కడ చేసుకుంటారని ప్రశ్నించింది. ఆర్టికల్ 19 ప్రకారం నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ ఉందన్నారు. ధర్నాకు అనుమతి ఇస్తారా..? లేదా అనే విషయం తమకు తెలియజేయాలని హైకోర్టు ఆదేశించింది. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు సిట్ నోటీసులు జారీ చేస్తే సహకరించడం లేదని ప్రభుత్వ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో బీజేపీ లీగల్ సెల్ హైకోర్టును ఆశ్రయించింది. ధర్నాకు అనుమతి ఇచ్చేలా పోలీసులకు, రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ లో బీజేపీ పేర్కొంది.

## అభివృద్ధి కార్యక్రమాలను
# పరిశీలించిన మంత్రి కొప్పుల

**జగిత్యాల మార్చి 24 (ప్రజా మంటలు):** జగిత్యాల చల్గల్ పండ్ల మార్కెట్ లో 6 కోట్ల తో నిర్మించిన 4 కవర్ షెడ్డులను ప్రారంబించి, మార్కెట్ ను పరిశీలించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేకర్ గౌడ్. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....దేశంలో అత్యుత్తమ



మ్యాంగో, మామిడి కాయ జగిత్యాలలో లభిస్తుంది. ఎమ్మెల్యే సంజయ్ కి అన్ని విధాలుగా సహకరిస్తూ మార్కెట్ అభివృద్ధి చేస్తా. వివిధ రకాల పండ్ల మార్కెట్ లకు జగిత్యాల జిల్లా అనుకూలం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత మారుమూల పట్టణాలలో సైతం కోట్ల నిధులతో మార్కెట్ ల నిర్మాణం. రైతు పక్ష పాతి ప్రభుత్వానికి అండగా ఉండాలని వ్యాపారులను, రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, డిసిఎంఎస్ ఛైర్మెన్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్డిఒ మాధురి, మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, పాక్స్ ఛైర్మెన్ మహిపాల్ రెడ్డి, సర్పంచ్ ఎల్ల గంగనర్సు రాజన్న, మార్కెటింగ్ అధికారులు ప్రకాష్, మండల పార్టీ అధ్యక్షులు బాలముకుందం, మాజీ ఏఎంసి ఛైర్మెన్ దశరథ రెడ్డి, మైనార్టీ నాయకులు అమీన్, మ్యాంగో ట్రేడర్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వేతనాలను, పెన్షన్లను
# నెల మొదటి తేదీనాడే చెల్లించాలి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** ఈ కుబేర్ లో నున్న పెండింగు బిల్లులను వెంటనే చెల్లించడంతో పాటు ప్రతి నెల మొదటి తేదీన వేతనాలు, పెన్షన్ లను చెల్లించాలని యుయస్పీసీ జనగామ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు పి. చంద్రశేఖర్




రావు, బి. లక్ష్మయ్య, ఇప్ప. రాంరెడ్డి, సిహెచ్. రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుఎస్పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా ట్రెజరీ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన చేపట్టిన సందర్భంగా వారు మాట్లాడుతూ....ధనిక రాష్ట్రమంటూనే ఉపాధ్యాయ, ఉద్యోగ, పెన్షనర్లకు ప్రభుత్వం నెల మొదటి రోజున జీతాలు, పెన్షన్ లను చెల్లించక పోవడం శోచనీయమన్నారు. బడ్జెట్ కేటాయించిన ఎయిడెడ్ టీచర్లకు మూడునెలలుగా వేతనాలు అంద లేదన్నారు. సరెండర్ సెలవు వేతనాలు, మెడికల్ రీ ఇంబర్స్ మెంట్ క్లేయింలు, జిపిఎఫ్, జిఎల్ఐయస్ చెల్లింపులు నెలలతరబడి పెండింగులో ఉన్న ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు పెండింగు బిల్లులన్నింటిని చెల్లించకుంటె మార్చి 28 న ఇందిరాపార్కు హైద్రాబాదులో మహాధర్నా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో డి. శ్రీనివాస్, జి. కళావతి, ఆకుల శ్రీనివాస్ రావు, నాగుల రాజు, బి. చొక్కయ్య, వెంకటేష్, శ్రీహరి, యండి. షరీఫ్, వజ్రయ్య, యం. యాదయ్య, యాదగిరి, బి. వెంకన్న, శ్రీహరి, అంకుశావలి, అశోక్, సునంద పాల్గొన్నారు.

# గాంధీలో "గంజాయి" కలకలం
### పేషంట్ అటెండెంట్ వద్ద గంజాయి పట్టివేత

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం సెక్యూరిటీ సిబ్బంది తనిఖీలో ఓ పేషంట్ అటెండెంట్ వద్ద గంజాయి, హుక్కా ను పట్టుకున్నారు. గాంధీ ఆసుపత్రి జీడీఎక్స్ సెక్యూరిటీ ఆఫీసర్ శివాజీ కథనం ప్రకారం.... ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ బ్లాక్ సమీపంలో అనుమానస్పదంగా



తిరుగుతున్న ఓ వ్యక్తిని సెక్యూరిటీ సిబ్బంది తనిఖీ చేశారు. అతడి వద్ద ప్లాస్టిక్ కవర్ లో దాచిన గంజాయితో పాటు ఓ హుక్కా దొరికింది. సదరు వ్యక్తిని ప్రశ్నించగా, తాను ఉత్తరప్రదేశ్ కు చెందిన ఇస్మాయిల్ అహ్మద్ (48) అని, తమ బంధువు షెహనాజ్ గైనిక్ వార్డులో ఉందని తెలిపాడు. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి సదరు వ్యక్తిని వారికి అప్పగించినట్లు శివాజీ వివరించారు.



ధర్మపురి దేవస్థానమునకు ధర్మపురి క్షేత్ర వాసులైన ప్రముఖ సినీ దర్శకులు ఎస్. హరీష్ శంకర్ దంపతులు విచ్చేసి దర్శనం చేసుకున్నారు. అనంతరం దేవస్థాన అర్చకులు, వేదపండితులు ఆశీర్వచనం ఇవ్వగా ఈఓ శ్రీనివాస్ శేష వస్త్ర ప్రసాదం, ఫోటో అందజేశారు వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ ఇందారపు రామన్న ఉన్నారు.

# వరంగల్‌లో ఈనెల 25న ప్రాజెక్ట్ వర్క్ డిస్‌ప్లే ప్రోగ్రామ్

**వరంగల్ మార్చి 24 (ప్రజామంటలు):** 25 మార్చి 2023న ప్రాజెక్ట్ వర్క్ డిస్ప్లే ప్రోగ్రామ్ మణిద్వీపా గార్డెన్స్, పోతన రోడ్, రామన్నపేట, వరంగల్ నిర్వహిస్తున్నట్లు కోవా హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మజర్ హుస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారుణ్య పౌరసత్వ కార్యక్రమం కోవా పీస్ నెట్‌వర్క్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ ఎస్ సి ఇ ఆర్ టి (తెలంగాణ రాష్ట్రం) సహకారంతో అమలు చేయబడిందని తెలిపారు. 2022-23 కోసం తెలంగాణలోని 122 పాఠశాలల్లో సాంఘిక శాస్త్రాల విధానం ద్వారా కమ్యూనిటీ సమస్యలకు పాఠశాల విద్యార్థులను సున్నితం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పైలట్ ప్రోగ్రామ్ 2022-23 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలోని 4 జిల్లాల్లోని 122 పాఠశాలల్లో కారుణ్య పౌరసత్వ కార్యక్రమాన్ని అమలు చేయడానికి పాఠశాల విద్యా శాఖ, తెలంగాణ ప్రభుత్వం కాన్ఫెడరేషన్ ఆఫ్ వాలంటరీ అసోసియేషన్స్ మధ్య సహకార కార్యక్రమం. రాబోయే సంవత్సరాల్లో తెలంగాణలోని ఇతర పాఠశాలలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించనున్నామని అన్నారు. పెద్దల సంరక్షణ, పబ్లిక్ సర్వీసెస్, పర్యావరణం ప్లాస్టిక్ వాడకం, పిల్లలకు విద్యను అందించడంలో తల్లిదండ్రులు ఎదుర్కొంటున్న సమస్యలు, పిల్లల కోసం భాగస్వామ్య బడ్జెట్, సోషల్ మీడియా ఫేక్ న్యూస్, బాల కార్మికులు ఈవ్ టీజింగ్, సామాజిక శాస్త్రానికి ప్రాథమిక పరిచయం, సామాజిక న్యాయ వాదం అంశాలు కవర్ చేస్తారని, వరంగల్‌లోని 26 పాఠశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు 25 మార్చి 2023న వారు రూపొందించిన ఎంపిక చేసిన ప్రాజెక్ట్ వర్క్ నివేదికలను ప్రదర్శిస్తారని, మణి ద్వీపా గార్డెన్స్, పోతన రోడ్, రామన్నపేట్, వరంగల్. గూగుల్ చిరునామా జోడించ బడిందన్నారు. ఉదయం 9.30 గంటలకు వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , మధ్యాహ్నం 2 గంటలకు వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రసంగాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రాజెక్ట్ వర్క్‌లను విద్యార్థులు ప్రదర్శిస్తారని, ఇలాంటి ప్రాజెక్ట్ వర్క్‌లను 21 మార్చి 2023న హైదరాబాద్‌లో 500 మంది విద్యార్థులు ప్రదర్శించారని, 27 మార్చి 2023న వికారాబాద్‌లో 29 మార్చి 2023న మహబూబ్‌నగర్‌లో నిర్వహించబడుతుందని వివరించారు.



## రీజినల్ సైన్స్ సెంటర్ ఆధ్వర్యంలో
# జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమాలు

**హన్మకొండ మార్చి 24 (ప్రజామంటలు):** రీజనల్ సైన్స్ సెంటర్ అధ్వర్యంలో నిర్వహించబడుతున్న జాతీయ గణిత శాస్త్ర వేడుకల్లో భాగంగా ఈరోజు హన్మకొండ జిల్లాలోని తరాలపల్లే, కడిపికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్, వకృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. తరాలపల్లే ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రీజనల్ సైన్స్ అధికారి వి.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ..తెలంగాణ లోనే ఏకైక రీజనల్ సైన్స్ సెంటర్, వరంగల్ పేరు గాంచినదని దాదాపు 69 సైన్స్ ప్రయోగాలు ప్రదర్శించ బడుతున్నాయని తెలియ చేస్తూ నిత్య జీవితంలో గణిత శాస్త్రానికి చాలా ప్రాధాన్యత ఉందని ప్రతి ఒక్కరూ గణితంలో ప్రావీణ్యత సంపాదించాలని కోరారు. ఉన్నత పాఠశాలలు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరైన జిల్లా సైన్స్ అధికారి ఎస్. శ్రీనివాస స్వామి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... నిత్య జీవితం లో గణితం యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతీ ఒక్కరూ ప్రముఖ మ్యాథమెటిషియన్ శకుంతలా దేవి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గణితం పై మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో హెచ్ ఎం అరుణ, మనోజ్ కుమార్, ఫీల్డ్-కోఆర్డినేటర్ రాజయ్య, ప్రాజెక్ట్ అసోసియేట్ అభినవ్ కాంబ్లీ, ఉపాధ్యాయు బృందం పాల్గొన్నారు.



# రంజాన్ మాస సందర్భంగా ఏర్పాట్లు

● మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గా లను సమదృష్టితో చూస్తూ వారికి అండగా నిలుస్తోందని జగిత్యాల బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకొనే రంజాన్ కు గౌరవ ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల పురపాలక సంఘం పరంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని జగిత్యాల బల్దియా చైర్మన్ గోలి శ్రీనివాస్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని జామా మసీదు వద్ద రంజాన్ మాసం ప్రారంభమైన సందర్భంగా రెండు చెత్త బుట్టలు, బ్లీచింగ్ పౌడర్ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు సంతోషంగా జరుపుకోవాలనే ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు మరియు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు పురపాలక సంఘం పరంగా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తుందని చెప్పారు. ప్రతి సంవత్సరం రంజాన్ కు ముస్లిం సోదరులు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్న విషయాన్ని గుర్తుచేశారు. ఈ సంవత్సరం కూడా రంజాన్ పండుగ ఏర్పాట్లకు 12.50 లక్షలతో అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏటా మున్సిపల్ ఆధ్వర్యంలో అధికారికంగా పట్టణంలో ఉన్న ప్రతి మసీదుకు రెండు చెత్త బుట్టలు, బ్లీచింగ్ పౌడర్ పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. పట్టణంలోని 29 మసీదులకు సమకూరుస్తున్నామని, పారిశుధ్య లోపం రాకుండా చూసుకుంటా మన్నారు. పట్టణంలోని అన్ని మసీదుల్లో శానిటైజేషన చేయించాలని శానిటైజేషన విభాగం అధికారులను ఆదేశించారు. రంజాన్ నేపథ్యంలో నెల రోజులపాటు ఉపవాసదీక్షలు చేపడతారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని అన్ని మసీదుల వద్ద రోడ్ల మరమ్మతులు, పరిసరాల పరిశుభ్రత, లైట్ ల ఏర్పాటు వంటి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని అధికారులను ఛైర్మన్ ఆదేశించారు. ఆటంకాలు లేకుండా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వాటర్ వర్క్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.నరేష్, డిఈ రాజేశ్వర్, బీఆర్ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, జామా మస్జిద్ సదర్ మమ్మద్ సిరాజ్, ఇర్ఫాన్ జాఫర్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు రాజ్ కుమార్, మైనారిటీ నాయకులు సుల్తాన్ ఉద్దీన్ అహ్మద్, ఈతేమాడ్, రీయాజ్ ఖాన్, మొహమ్మద్ వసీం, సోహెల్, ఫెరోస్, జమ్ము, శానిటరీ ఇన్స్పెక్టర్ బాలే ఎల్లం, అశోక్, జవాన్ గోపాల్, విష్ణు, నక్క బాపు పాల్గొన్నారు.



# ధర్మపురిలో కాంగ్రెస్ నిరసన

**ధర్మపురి మార్చి 24 (ప్రజామంటలు):** రాహుల్ గాంధీ పైన లోక్ సభలో వేసిన అనర్హత వేటును నిరసిస్తూ, జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ జెడ్పిచైర్మెన్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యం లో నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసి నిరసన ప్రదర్శన చేశారు. ఈ సంధ్బంగా అడ్లూరి లక్ష్మన్ కుమార్ మాట్లాడుతూ....రాహుల్ గాంధీ పైన వేసిన అనర్హత వేటు ను కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారనీ, రాహుల్ గాంధీ దేశం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయ కుండా ప్రజల కోసం కష్టపడుతున్నరనీ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టు వంటిదని, అదానీ - మోడీ చీకటి స్నేహం పై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం వల్లనే కోర్టు ఉత్తర్వులను వెంటనే అమలు చేసి రాహుల్ గాంధీ గారి సభ్యత్వాన్ని రద్దు చెయ్యడం జరిగిందని దేశంలో మోడీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు ముందున్నయని రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు ఉంటాయని బీజేపీ ప్రభుత్వన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన బట్ల ధినేష్, ధర్మపురి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింహ రాజు ప్రసాద్, జైన ఎంపీటీసీ బ్లాక్ కాంగ్రెస్ 1 అధ్యక్షులు కుంట సుధాకర్, ధర్మపురి మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందేని మొగిలి, ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఉపధ్యక్షుడు వేముల రాజేష్, జైన ఉప సర్పంచ్ కోరుట్ల శ్రీను, సీపతి సత్యనారాయణ, అయ్యోరీ మహేష్, చిలుముల లక్ష్మన్, ఈఫ్తికర్ రఫియొద్దిన్, పోచయ్య, నరసింహులు, మల్లేష్, దేవవరం, ప్రశాంత్, సుముక్, షబ్బీర్, మహేందర్, ముత్తినేని మల్లేష్, ఇంద్రాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఆగని చోరీలు
### ఈసారి కొండగట్టు గుట్ట కింద ఎల్లమ్మ గుడి టార్గెట్ చేసిన దొంగలు
### పోలీసులకు సవాల్ గా మారిన వరుస దొంగతనాలు

**కొండగట్టు మార్చి 24 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టులో జరుగుతున్న వరుస దొంగతనాలు పోలీసులకు సవాల్ గా మారుతున్నాయి. దొంగతనం జరిగిన 24 గంటల్లోనే పోలీసులు దొంగలను పట్టుకుంటున్నా దొంగతనాలు మాత్రం ఆగడం లేదు. కొద్ది రోజుల క్రితం కొండగట్టు గుట్ట పైన గుడిలో, సత్రంలో జరిగిన వరుస దొంగతనాలను మరువక ముందే ఈసారి దొంగలు గుట్ట కింద ఎల్లమ్మ గుడిని టార్గెట్ చేశారు. దీంతోపాటు కోడిగుడ్ల లోడుతో ఇంటి ముందు పార్కు చేసిన ట్రాలీ ఆటో కూడా ఎత్తుకెళ్లారు. మల్యాల ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం గురువారం తెల్లవారు జామున కొండగట్టు దిగువ ప్రాంతంలో ఎల్లమ్మ గుడిలో హుండి చోరీ జరిగినట్లు గుడి అధ్యక్షుడు నవీన్ గౌడ్ తెలిపారు. హుండీలో ఉన్న సుమారు2000 నగదు ఎత్తుకెళ్లినట్లు నవీన్ ఫిర్యాదు చేశాడు. దీంతోపాటు మోహన్ అనే వ్యక్తికి చెందిన కోడిగుడ్ల లోడుతో ఉన్నటు వంటి ట్రాలీ ఆటోను కూడా దొంగలు ఎత్తుకెళ్లారు. కాగా పోలీసులు దొంగల కోసం వేట ప్రారంభించారు. దొంగలు ఎత్తుకెళ్లిన ట్రాలీ సిసి ఫుటేజ్ లో రికార్డు కావడంతో వాటిని శుక్రవారం మీడియాకు రిలీజ్ చేశారు. దొంగలను పట్టుకోవడంలో సహాయ పడవలసిందిగా ఎస్ఐ కోరారు.

## జాతీయ పంచాయతీ
# పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం

**గొల్లపల్లి మార్చి 24 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ 2021 -2022 మండల స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల



ప్రధానోత్సవ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నక్క శంకరయ్య ఆధ్వర్యంలో పురస్కారాల్లో భాగంగా రాపల్లి సర్పంచ్ నల్ల శ్యామ్, ఎంపీటీసీ సభ్యురాలు కూచాడి మంజుల రవీందర్రావు, పంచాయతీ కార్యదర్శి, సాయిలు పురస్కారాన్ని అందుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో జడ్పిటిసి జలంధర్, ఎంపీడీవో నవీన్, ఎంపీఓ సురేష్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని
# సందర్శించిన అడిషనల్ కలెక్టర్

**గొల్లపల్లి మార్చి 24 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో రాపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని శుక్రవారం అడిషనల్



కలెక్టర్, బి.ఏస్. లత, ఆర్డీఓ మాధురి సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కంటి పరీక్షలు చెయించుకుంటున్నా వారి వివరములు సరిఅయిన విధంగా నమోదు చేయాలని వైద్య సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నల్ల శ్యామ్, ఎంపిటిసి మంజుల, తహసిల్దార్ మధుగౌడ్, డా, నరేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు నిజాంపేటలో
# ఉచిత మెగా వైద్య ఔషధ శిభిరం

**సికింద్రాబాద్ మార్చి 24 ( ప్రజామంటలు):** ఈనెల 25 శనివారం నిజాంపేట రాజీవ్ గృహకల్ప ప్రభుత్వ స్కూల్ లో ఉచిత మెగా వైద్య, ఆరోగ్య ఔషద శిబిరాన్ని




నిర్వహిస్తున్నట్లు జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు. కోహెన్స్ లైఫ్ సైన్సెస్ సీ.ఎస్.ఆర్ కింద నిర్వహించే ఉచిత వైద్య శిభిరంలో నారాయణ మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన జనరల్ మెడిసన్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, పీడియాట్రిక్, డెర్మాటాలజీ డాక్టర్లు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను అందచేస్తారన్నారు. డయాబెటిక్, హెచ్.జీ, బీపీ, ఈసీజీ, వైద్య పరీక్షలను ఈసందర్భంగా నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మద్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించే ఫ్రీ మెడికల్ క్యాంపును సందర్శించి నిజాంపేట ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని జనహిత సేవా ట్రస్ట్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## శివాలయ పునః నిర్మాణానికి భూమి పూజ

**ఎల్కతుర్తి మార్చి 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో పురాతన కాలానికి చెందిన శివలింగేశ్వర స్వామి ఆలయము శిథిలావస్థ అయినందున నూతనంగా గుడి నిర్మాణానికై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వేదమంత్రాలతో మధ్య పూజ కార్యక్రమం జరుగుతుండగా పిల్లలు



పెద్దలు స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళలు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ ప్రత్యేక పూజలు చేశారు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది అని పూజారి గోపీ శర్మ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి చల్ల మల్లారెడ్డి, ఉప సర్పంచ్ ప్రవీణ్ కుమార్, పెద్ది శ్రీనివాస్ రెడ్డి, పెద్ది తిరుపతిరెడ్డి, నల్ల రాజిరెడ్డి (రిటైర్డ్ డి ఎం బీడీఎల్,), ముచ్చ బుచ్చిరెడ్డి, ఇరిగేసి సంపత్ రావు, పెద్ది రాకేష్ రెడ్డి, కత్తుల రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ రావుల రమేష్, రావుల గుండయ్య, ఎంపీటీసీ బుల్లెడ్ల సమ్మిరెడ్డి, స్వరూపారాణి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి ఎన్. అరుణ్ కుమార్, కారోబార్ ఎండి హైమత్ పాషా, వార్డు మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దామెర ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**ఎల్కతుర్తి మార్చి 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని దామెర ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో వార్షికోత్సవాలు హెడ్మాస్టర్ సాల్మన్ రాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ నాటికలు ఏకాపాత్రాభినయం జానపద గేయాలు పాడుతూ ఆడుతూ పిల్లల తల్లిదండ్రులను అధ్యాపకులను మైమరిపింపజేశారు. ఇలాంటి ఉత్సవాలు





ప్రైవేటు పాఠశాలలో ఎక్కువగా కనిపిస్తాయని ఇలాంటి ఉత్సవాలు ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించుకోవాలని ఈ సందర్భంగా ఎంఈఓ ఈసారి రవీందర్ అన్నారు. పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.... పిల్లలు విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదవాలని అన్నారు పాఠశాల ఎ స్ఎంసీ చైర్మన్ సాతురి. కిష్టయ్య మాట్లాడుతూ.... ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యను అధ్యాపకులు అందిస్తున్నారని విద్యను వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సాల్మన్ తో పాటు ఎంపీటీసీ గొర్రె ఆదామ్, ఫైండ్ల తిరుపతిరెడ్డి, మాజి సర్పంచ్ గుండ ప్రతాపరెడ్డి సర్పంచ్ చల్ల రవీందర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్.ఎం. రామాంజనేయులు, అధ్యాపకులు శ్రీనివాస్, రవికుమార్, రమేష్, మొదలగువారు ఉన్నారు.

## త్రైత సిద్ధాంత యుగాది క్యాలెండర్ ఆవిష్కరణ

**ఎల్కతుర్తి మార్చి 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ –(త్రైత శకం–45) లను హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ అధికార బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే ఓడితల సతీష్



కుమార్ ఆవిష్కరించారు. సభ్యులు మాట్లాడుతూ.... శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో రూపొందించడం జరిగింది ఈ కాలసూచికలో విశేషాల్లో భాగంగా దేవాలయ సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం, తెలుగు పండుగల భగవద్గీత రచించడం జరిగింది. తెలుగు యుగాది క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షుడు, సభ్యులు సదానిరంజన్ సిద్ధాంతి రాణి, సభ్యులు అందరూ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న ఛలో హైదరాబాద్

- రాజధాని నగర దిగ్బంధాన్ని విజయవంతం చేయండి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** కేంద్రంలో సంపూర్ణ మెజార్టీ ఉండి కూడా వర్గీకరణ చేయకుండా, ఇచ్చిన మాటకు కట్టుబడకుండా బిజెపి మాదిగలకు నమ్మకద్రోహం చేసి బిల్లు పెట్టకుండా తీరని అన్యాయం చేస్తుందని ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు చేపట్టిన మాదిగల సంగ్రామ యాత్ర 19వ రోజుకు చేరుకుంది. జనగామ జిల్లా రైల్వే స్టేషన్ నుంచి జనగామ చౌరస్తా వరకు డప్పు చప్పులతో ర్యాలీని నిర్వహించారు. చత్తీస్ గడ్ రాష్ట్రం భూపాలపట్నం నుంచి ప్రారంభమైన మాదిగల సంగ్రామ యాత్ర జనగామ జిల్లాకు చేరుకోగా యాత్రకు మహాజన సోషలిస్టు పార్టీ, ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్, విహెచ్పిఎస్ అనుబంధ విభాగాల నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎం.ఎస్.పి జనగామ జిల్లా ఇన్చార్జ్ ఇనుముల నరసయ్య మాదిగ అధ్వర్యంలో కర్ణాకర్ జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతలు జిల్లా అధ్యక్షులు పాగాల సంపత్ రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి చెంచారపు శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ప్రజా వైద్యులు డాక్టర్ రాజమౌళి, ప్రజా కళాకారులు జి. కృష్ణ, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర బాధ్యులు స్వామి నాయక్ సంఘీభావం ప్రకటించి పాదయాత్రలో పాల్గొన్నారు. ఏప్రిల్ 4న లక్షలాది మందితో హైదరాబాద్ నగరాన్ని దిబ్బందించబోతున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముక్కెర ముఖేష్ మాదిగ, ములుగు జిల్లా కన్వీనర్ పుల్లూరు కరుణాకర్ మాదిగ, జనగామ జిల్లా కో కన్వీనర్లు ఇనుముల అనిల్ మాదిగ, బొట్ల మహేష్ మాదిగ, జిల్లా ఇంచార్జి చేతన్ మాదిగ, గుగ్గిళ్ళ సురేష్ మాదిగ, విజయ్ మాదిగ, సతీష్ మాదిగ, యాత్రకు స్వాగతం పలికిన సీనియర్ నాయకులు ఎడెల్లి సోమశేఖర్ మాదిగ, చుంచు రాజు మాదిగ, జిల్లా కో ఇంచార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ, కన్నారపు పరశురాములు మాదిగ, నిర్మాల భాస్కర్ మాదిగ, గువ్వల రవి మాదిగ, కొడిదేటి కుమార్



మాదిగ, జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నాగేష్, నియోజక వర్గ సీనియర్ నాయకులు సందెన రవీందర్ మాదిగ, ఆల్వాల నర్సింగరావు మాదిగ, (స్టే) నియోజకవర్గ ఇంచార్జి చాడ ఏలియా మాదిగ, అరూరి శ్రీనివాస్ మాదిగ, గుర్రం శ్యంసన్ మాదిగ, మచ్చ ఆబ్బయ్య మాదిగ, ఆల్వాల అనిల్ కుమార్ మాదిగ, పాకాల కుమారస్వామి మాదిగ, అల్వాల రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ మండల కన్వీనర్ పాలమాకుల శ్రవణ్ కుమార్, మిద్దేపాక ఏళ్లన్న, సతీష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు అండగా బిజెపి మహా ధర్నా

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** కోట్లాది మంది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగుల జీవితాలు అంధకారంగా మారాయని, బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చెల్లిందని బిజెపి నేత, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బోగ శ్రావణి ప్రవీణ్ ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ.... టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి ఘటనపై నేటికీ సీఎం కేసీఆర్ స్పందించకపోవడం దురదృష్టకరం అన్నారు. పేపర్ లీకేజి తో రాష్ట్రంలోని 50 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలు ఆగం అవుతుంటే, రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కేవలం ఇద్దరు ఉద్యోగులను బాధ్యులను చేయడం విచారకరం అన్నారు. తప్పు చేస్తే తన సొంత బిడ్డలను భర్తరఫ్ చేస్తామన్నారు కేసీఆర్, పేపర్ లేకేజి ఆరోపణపై మంత్రి కేటీఆర్ ను భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు. లీకేజి ఘటనను ప్రశ్నించే ప్రతిపక్షలపై తన ఇంటి సంస్థ సిట్ ద్వారా నోటీసులు జారీ చేయించడం దురదృష్టకరం అన్నారు. టీఎస్పీసి ఉద్యోగాల క్యాలెండర్ విడుదల చేయకుండా, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, స్టైఫండ్ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. భవిష్యత్ లో బీఆర్ఎస్ పార్టీకి విద్యార్థులు, నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్తారన్నారు. టీఎస్పీసి అభ్యర్థులకు రూ.లక్ష పరిహారం ఇవ్వాలని, టీఎస్పీసి కమిటీని తొలగించడంతో పాటు ఘటనకు బాధ్యతగా మంత్రి కేటీఆర్ ను భర్తరఫ్ చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ నెల 25 న నిరుద్యోగులకు అండగా నిలిచేందుకు తలపెట్టిన బిజెపి నిరుద్యోగ గోస – బిజెపి భరోసా కార్యక్రమం కు వేలాదిగా నిరుద్యోగులు తరలివచ్చి నిరుద్యోగుల ఆకాంక్షలను ప్రభుత్వానికి చాటి చెప్పాలని ఆమె పిలుపినిచ్చారు. ఈ సందర్భంగా జగిత్యాల అసెంబ్లీ కన్వీనర్ మదన్ మోహన్ మాట్లాడుతూ.... అధికార పార్టీ నాయకుల యొక్క అనుచరులు అధికార పార్టీ యొక్క బినామీలు ఈ యొక్క గ్రూప్ వన్ లీకేజ్ కి ఏదైతే కారణం అవుతుందో వీళ్లకు రాబోయే రోజుల్లో నిరుద్యోగులు గుణపాఠం చెబుతారు. ఇప్పటికే మొన్న జరిగినటువంటి హైదరాబాద్ రంగారెడ్డి నియోజకవర్గంలో



టీచర్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ఉపాధ్యాయులు ప్రభుత్వానికి గుణపాఠం చెప్పారు. గతంలో ఉద్యమం టైంలో నీళ్లు నిధులు నియామకాలు అని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారు, లక్ష ఇరవై వేల ఉద్యోగులకు నోటిఫికేషన్లు ఇస్తామన్నారు కానీ 40 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేశారు. రేపు జరగబోయే నిరుద్యోగ నిరసన దీక్ష కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు బండి సంజయ్ మరియు నిజాంబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ పిలుపుమేరకు జిల్లా నాయకులు మరియు నిరుద్యోగులు కదలి రావాలని నాయకులు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, రంగు గోపాల్, లక్ష్మణ్ మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ప్రభుత్వ పాఠశాలను కూల్చడమేంది..?

- ఎండలో నేలపై విద్యార్థులకు విధ్యాబోధన
- కాంట్రాక్టర్ పై క్రిమినల్ కేసు పెట్టాలి
- బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ సారంగపాణి

**సికింద్రాబాద్ మార్చి 24 (ప్రజామంటలు):** సీతాఫల్ మండి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాల తరగతి గదులను ఎలాంటి అనుమతి తీసుకోకుండా, కనీసం సమాచారం ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా కూల్చివేసిన కాంట్రాక్టర్ పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ మేకల సారంగపాణి డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు శు క్రవారం పాఠశాలను సందర్శించి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడి, వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఎంతో చరిత్ర కలిగిన ఈ పాఠశాల భవనాన్ని ఉగాది పండుగ సెలవు రోజున కాంట్రాక్టర్ కూల్చడంతో 800 విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా తయారైందన్నారు. ప్రస్తుతం ఎండలో నేలపై కూర్చుని పాఠాలు వింటున్నారని, ఇంత అన్యాయం ఎక్కడా లేదన్నారు. దోపిడి దొంగల్లాగా బీరువాలు, ల్యాబ్ ధ్వంసం చేసి, స్టూడెంట్స్ రికార్డులను చెల్లా చెదురుగా పడేశారని వాపోయారు. కొత్త బిల్డింగ్ కు తాము వ్యతిరేకంగా కాదని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతోనే బిల్డింగ్ మంజూరైందన్నారు. కాని ప్రస్తుత స్కూల్ విద్యార్థులను మరో చోటికి తరలించిన తర్వాత కూల్చివేత ప్రారంభిస్తే బాగుండేదన్నారు. ప్రస్తుతం కరెంట్ లేక చీకటిలో విద్యాబోధన జరగడం లేదని, మరో వైపు చీకటిలో ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ రాయడానికి టెన్త్ క్లాస్ స్టూడెంట్స్ నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూత వేటు దూరంలో ఉన్న ఎమ్మెల్యే, డిప్యూటి స్పీకర్ క్యాంపు ఆఫీస్ సమీపంలో ఈ దారుణం జరగడం అన్యాయమని, కనీసం ఎమ్మెల్యే ఒకసారి కూడ పాఠశాలను సందర్శించకపోవడం ఘోరమన్నారు. తక్షణం స్కూల్ ను సురక్షితమైన స్థలానికి తరలించాలని, విద్యార్థుల వార్షిక పరీక్షలు ముంచుకొస్తున్న తరుణంలో ప్రభుత్వం కనీస మానవతా దృక్పదంతో స్పందించి, వారి భవిష్యత్ ను కాపాడాలని సారంగపాణి కోరారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు



రాచమల్ల కృష్ణమూర్తి, జిల్లా కార్యదర్శి కనకట్ల హరి, జిల్లా కార్యదర్శి మలికంటి వీరన్న, జిల్లా అధికార ప్రతినిధులు ప్రభు గుప్తా, శారద మల్లేష్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కన్నాబిరాం, డివిజన్ అధ్యక్షుడు అంబాలా రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, రాము వర్మ, బీజేవైఎం కన్వీనర్ అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సీతారామ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన

**కోరుట్ల మార్చి 24 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గము లోని వెంకటాపూర్ గ్రామములో శుక్రవారం సీతారామ స్వామి విగ్రహం ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సీతారాముల దీవెనలు వెంకటాపూర్ గ్రామంపై ఎల్లప్పుడూ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోటనారాయణ, బిఆర్ఎస్ మండల్ ప్రెసిడెంట్ రాజేష్, కోరుట్ల పట్టణ అధ్యక్షులు అనిల్ మున్సిపల్ వైస్ చైర్మన్ పవన్, రైతు సమితి జిల్లా అధ్యక్షులు చీటి వెంకట్రావు, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డ్ నెంబర్స్, కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సక్సెస్ మంత్రపై ఎస్పీ కాలేజీలో వర్క్ షాప్

**సికింద్రాబాద్ మార్చి 24 ( ప్రజామంటలు):** పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ డిగ్రీ, పీజీ కాలేజీలో శుక్రవారం రిటైర్ట్ ఇండియన్ రైల్వేస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ , ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎం.ఎస్ ప్రకాశ్ రావు కళాశాల విద్యార్థులు, లెక్చరర్లకు సక్సెస్ మంత్ర– విజయం





సాదించడం ఎలా? అనే టాపిక్ పై ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ విద్యానగర్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సక్సెస్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ.... అతిపేద కుటుంబాల్లో జన్మించిన వారు కూడ నేడు ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారని, దానికి కారణం చిన్నప్పటి నుంచి వారికి చదువులో ఉన్న శ్రద్ధ, పట్టుదల మాత్రమేనని అన్నారు. ఒక లక్ష్యంతో ముందుకు వెళ్ళి సక్సెస్ ను అందుకోవాలన్నారు. ఉన్నత చదవుతోనే చక్కటి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎన్. హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డా.అమర్ నాథ్ శర్మ, ఆకాడమిక్ కో ఆర్డినేటర్ ఏ. విద్యాజ్యోతి, శ్రీ సత్యసాయి సేవా సంస్థ విద్యానగర్ సమితి ప్రతినిధులు కృష్ణమూర్తి, సాయిరామ్, ప్రసాద్, లక్ష్మీనారాయణ, మాధవి, కరుణశ్రీ, కాలేజీ ఫ్యాకల్టీ ఉమారాణి, వినూత, జ్యోత్స్న, రమేశ్, తదితరులు పాల్గొన్నారు..

## చిరుధాన్యాల సంవత్సరం, పోషణ పక్వాడ

**గొల్లపల్లి మార్చి 24 (ప్రజామంటలు)**: గొల్లపల్లి మండలంలోని దట్నూరు గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీలో పోషణ పక్వాడ చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, కొర్రలు, ఆర్కలు, సాధువులు, మినుములు,



పెరటి తోటల పెంపకం పరిసరాల పరిశుభ్రత హ్యాండ్ వాష్ గూర్చి వారికి అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో జొన్నలు, రాగులు, సజ్జలు, చిరుధాన్యాలు రోజు ఆహారంలోని దానివల్ల కలిగే లాభాలు గూర్చి వివరించారు. తదుపరి అప్పర్ ప్రైమరీ స్కూల్లో పిల్లలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాల పైన వ్యాసరచన పోటీలు నిర్వహించి వారికి ప్రథమ ద్వితీయ తృతీయ ప్రైసులు ఇవ్వడం ఈ కార్యక్రమంలో పిల్లలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత వాటి వల్ల కలిగే లాభాలు న్యూట్రి గార్డెన్ ఐరన్ గూర్చి వారికి వివరించడం ఈ కార్యక్రమంలో సర్పంచ్ పావని నగేష్, ఉప సర్పంచ్ మీసాల పోషవ్వ, ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం, ప్రధానోపాధ్యాయులు, ఆశా వర్కర్ అన్నపూర్ణ అంగన్వాడీ టీచర్ దూస రాధ, మంజుల, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముక్తిదాయకం.. పురాణ శ్రవణం

**ధర్మపురి మార్చి 24 (ప్రజామంటలు):** పురాణ శ్రవణం ముక్తి దాయకమని, శ్రద్ధతో పురాణ శ్రవణం గావించడం పురాకృత సుకృతమని కలియుగంలో ముక్తిని, తద్వారా జన్మరాహి త్యాన్ని పొందగల దివ్య సాధనం పురాణ



కాలక్షేపమని లబ్దప్రతిష్టులైన రచయిత్రి, పౌరాణికులు, విదుషీమణి కొరిడె (తాడూరి) రమాదేవి ఉద్ఘాటించారు. రామ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా క్షేత్రంలో గోదావరీ తీరాన వెలసిన రామాలయంలో, విశ్రాంత ట్రెజరీ అధికారి ఇందవరపు లక్ష్మీ కాంత శర్మ, గుండమ్మ సౌజన్యంతో దేవాలయ వంశ పారంపర్య నిర్వాహకులు అర్చకులు తాడూరి రఘునాథ్ శర్మ ఆద్వర్యంలో శ్రీరామ నవమి వరకు నిర్వహిస్తున్న శ్రీ మద్రామాయణ పురాణ కార్యక్రమ నిర్వహణ సందర్భంగా మూడవ రోజైన శుక్రవారం రమాదేవి పురాణ ప్రవచనం గావిస్తూ, రామాయణ మహాత్మ్యాన్ని వివరించారు. కార్యక్రమంలో నిర్వహణ బాధ్యులు తాడూరి బాల కిష్టయ్య, బలరాం, రఘునాథ్, ఆశ్విత్, కోరిడే శంకర్, గుండయ్య, మహిళా మండలి సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు భాగస్వాములైనారు.

## 'చిరుధాన్యాల' పై వ్యాసరచన పోటీలు

**తరిగొప్పుల మార్చి 24 (ప్రజామంటలు):** మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో పోషణ పక్షం గురించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో మిల్లేట్స్ (చిరుధాన్యాలపై) వ్యాసరచన పోటీలు



పెట్టినారు. ప్రథమ ద్వితీయ బహుమతులు అందిస్తామని తెలిపారు. మండల కేంద్రంలోని (బంజరుపల్లి) అంకుషాపూర్, తరిగొప్పుల, అబ్దుల్ నాగారం, బొతగట్టు నాగారం, గ్రామంలా లోని మిల్లేట్స్ (చిరుధాన్యాలపై) గర్భిణులు బాలింతలకు తల్లులకు అవగాహన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ జంగ వీరయ్య, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు లక్ష్మీ, సౌందర్య, ఉమ, గంగ, శారద, అంజమ్మ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

## 28, 29వ వార్డులలో హాత్ సే హాత్ జోడో యాత్ర

**జనగామ మార్చి (ప్రజామంటలు):** టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు జనగామ పట్టణం మున్సిపల్ పరిధి లోని 28, 29వ వార్డులలో జనగామ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్రను అంబబావి నుంచి పాదయాత్ర ప్రారంభించి గడప గడపకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందేశాన్ని కరపత్రాలను ప్రజలకి అందించారు. అనంతరం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెంచారపు శ్రీనివాస్ రెడ్డి మాజీ మున్సిపల్ కౌన్సిలర్ 28వ వార్డు కాంటెస్ట్ అభ్యర్థి సుంకరినేని రఘు, జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్,ఓబీసీ సెల్ జనగామ జిల్లా అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్, జనగామ మండల అధ్యక్షుడు కొన్నే మహేందర్ రెడ్డి, జనగామ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కల్యాణి 28వ వార్డు ఏన్రోలర్ యండి జానిమియా యాత్రలో పాల్గొని మాట్లాడారు. హాత్ సే హాత్



జోడో అభియాన్ పాదయాత్ర లో పాల్గొన్న జనగామ పట్టణ కాంగ్రెస్ శ్రేణులు వడ్లకొండ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి ఓబీసీ సెల్ రాష్ట్ర కో కోఆర్డినేటర్ కర్రె రాజశేఖర్ జనగామ జిల్లా నాయకులు కట్ట కృష్ణ పట్టూరి శ్రీనివాస్ రంగు రవి జనగామ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యండి మాజిద్ జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతిష్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ యండి సర్వర్ జనగామ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సలేంద్ర శ్రీనివాస్ పిట్టల రాజు మైనార్టీ సెల్ నాయకులు జఫర్ షరీఫ్, వేముల మల్లేశ్, దేవర సత్తయ్య, మహేశ్వరం శ్రీనివాస్, పాము నర్సింగరావు, జనగామ పట్టణ పొన్నాల యువసేన అధ్యక్షుడు కందుల రాజు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ యండి. ఫయాజ్, చింతకింది నరేష్, బత్తిని నిఖిల్, ఎదునూరి యాదగిరి, మరోజు శ్రీనివాస్, ఉళ్ళెంగు మధు, కొండ శ్రీనివాస్, కొండ కిరణ్, సౌడ మహేష్, యండి అజం, పులిగిల్ల శివ యాదవ్, బెజడి హరీష్, సులేగం రాఘవేంద్ర, కోడం నరసింహులు మచ్చ కుమార్, గర్ధస్ శేఖర్, గర్ధస్ రాజశేఖర్, బుధరపు రాజేష్, రాము, శ్రావణ్, పెద్దూరి నరేష్, నాగరాజు, కొమురయ్య, కొంగరి మురళి, చింతకింది శ్రీను తదితరులు పాల్గొన్నారు.









గదం యాదగిరి జ్ఞాపకార్థంగా కుటుంబ సభ్యులచే జనగామ జిల్లా నిరుపేదలకు సంచార జాతుల వారికి అన్నదానం. పాల్గొన్న గాదం వెంకటేష్, నరేష్, మహేష్, ప్రసాద్, జోగు భాస్కర్, కర్రె రాజశేఖర్, ఇటుక శంకర్,నరేంద్ర, , రంజిత్, సాయి, దిలీప్, గుజ్జుల నలిన్, రోహిత్, నాని, ప్రశాంత్.

# జిల్లా మ్యూజియాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

- గొప్ప మ్యూజియమని ప్రశంసలు

**కరీంనగర్ మార్చి 24 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ పురావస్తుశాఖ మహాత్మాగాంధీ స్మారక మ్యూజియాన్ని, పురావస్తు శాఖ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కన్నన్ గురువారం ఉదయం ఆసక్మికంగా సందర్శించి, మ్యూజియంలోని పురావస్తు అంశాలను, ప్రాచీన విగ్రహాలను, ఫిరంగులను, శాసనాలను, నాణేలను చూసి, తమ సంతోషం వ్యక్తం చేశారు. మ్యూజియం బహిరంగ ఆవరణలోని గొప్ప గొ ప్ప పురావస్తు విగ్రహాలను, ప్రాచీన శిలాశాసనాలు, శాతవాహనుల కాలం నాటి పాశిగాం బౌద్ధ మ్యూజియాన్ని, మ్యూజియం మరో విభాగంలోని కోటిలింగాల బౌద్ధ చైత్యం లోని శిల్పాకృతులను సందర్శించి ఇన్ని సేకరణలు ఉన్న ఈ మ్యూజియం ఎంతో గొప్పదని ప్రశంసించారు. గంగాధర మండలంలోని వెంకటాయపల్లి బావిలో దొరికిన కాకతీయ కాలం నాటి రాగిరేకులను, ఎలగందుల కోటలో దొరికిన ఫ్రెంచి యువ ఇంజనీర్ సమాధి శిలా ఫలకాన్ని, ఆసఫ్ జాహీల కాలం నాటి చైనా పింగాణీ వస్తువులు, ప్రాచీన శిలాయుగం నాటి ఆదిమానవుడి పనిముట్లు, సుప్రసిద్ధ చరిత్రకారుడు స్వర్గీయ ఠాకూర్ రాజారాంసింగ్ సేకరించిన గోదావరి, మానేరు నదీలోయల్లోని ప్రాచీన ఆదిమానవుడి కాలపు శిలాజాలను చూసిన కలెక్టర్ వాటి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. మ్యూజియంలోని గ్యాలరీ విభాగంలోని కోటిలింగాల బౌద్ధ చైత్యం శిల్ప ఖండికలను చూసి, ఇవి జైనులవి కావా యని ప్రశ్నిస్తూ వాటి వివరాలను అడిగి తెలుసుకొన్నారు. తన (కలెక్టర్ బంగ్లా) నివాసం వెనక ఉన్న మ్యూజియం ఆవరణలోని బౌద్ధ శిల్పాలు, గణపతి విగ్రహాలు, వేములవాడ చాళుక్యుల శిలాశాసనాలు, శాతవాహనుల కాలం నాటి మొక్కట్ రావు పేట బ్రాహ్మీ శిలాశాసనాలు, రెండు దశాబ్దాల కిందట తరలించిన పాశిగాం బౌద్ధ స్థూపాన్ని చూసి అచ్చెరువొందారు. మ్యూజియంలోని వివిధాంశాల వివరాలను అడిగి తెలుసుకొన్నారు. హైదరాబాద్ సీనియర్ ఫీచర్స్ జర్నలిస్ట్ దీపల్ గాలా, ట్రైనీ కలెక్టర్ లెనిన్ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట వచ్చారు. మ్యూజియం సందర్శించినపుడు జిల్లా కలెక్టర్ కు పురావస్తుశాఖ, మ్యూజియమ్స్ సహాయ సంచాలకులు సాగర్, వారి సిబ్బంది స్వాగతం పలికి, వారి వెంట ఉండి వివరాలు అందజేశారు. స్థానిక చరిత్రకారులు సంకేపల్లి నాగేంద్రశర్మ, కలెక్టర్ ను కలుసుకొని, మ్యూజియం,పురావస్తు శాఖ కార్యాలయ భవనాలు శిథిల దశకు చేరుకొన్నందులన వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. తాను రాసిన చరిత్ర పుస్తకాలను జిల్లా కలెక్టర్ గారికి అందజేశారు. 1969లో మహాత్మాగాంధీ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని అప్పటి విద్యా, సాంస్కృతిక శాఖా మాత్యులు పివి.నరసింహారావు 20 గుంటల విలువైన స్థలాన్ని సేకరించి, మ్యూజియం,



కార్యాలయ భవనాలను నిర్మించారని జిల్లా కలెక్టర్ కన్నన్ కు వివరించారు. అర్ధ శతాబ్ధి కాలం పూర్తి చేసుకొన్న ఈ భవనాలు పూర్తిగా శిధిలావస్థకు చేరాయని, వాటి స్థానంలో కొత్త భవనాలు నిర్మించాలని కోరారు. పిల్లర్స్ లేకుండా కట్టడం వల్ల మ్యూజియం, కార్యాలయ భవనాలు రేపో మాపో కూలే శిథిలావస్థకు చేరాయని, కరీంనగర్ స్మార్ట్ సిటీ లో భాగంగా ఈ మ్యూజియాన్ని చేర్చారని, ఆ స్కీం కింద కొత్త భవనాల నిర్మాణాలను చేబట్టాలని, అవసరమైతే కలెక్టర్ బంగ్లా నివాసపు స్థలాన్ని కూడా వినియోగించాలని జిల్లా కలెక్టర్ కన్నన్ కు శర్మ విజ్ఞప్తి చేశారు. తాను ఈ విషయాన్ని సానుకూలంగా పరిశీలిస్తానని కలెక్టర్ హామి ఇచ్చారు. శ్రీరాజరాజేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం అధిపతి, సహాయ ఆచార్యులు సుధాకర్, స్థానిక చరిత్రకారులు, రచయిత సంకేపల్లి నాగేంద్రశర్మ తదితరులు జిల్లా కలెక్టర్ వెంట వున్నారు. జిల్లా కలెక్టర్ కన్నన్ అరగంట సేపు మ్యూజియంలో వివిధాంశాలను ఆసక్తితో తిలకించారు.

# జనగామలో హాత్ సే హాత్ జోడో యాత్ర

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** జనగామ పట్టణంలో హాత్ సే హాత్ జోడోయాత్ర ఉదయం జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పీసీసీ సభ్యులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పూలమాలవేసి యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర ఒకటవ వార్డు ఇండస్ట్రియల్ ఏరియా నుండి అంబేద్కర్ నగర్ సంజయ్ నగర్ ధర్మకంచ అమ్మ బావి, నెహ్రూ పార్క్ మీదుగా సుమారు 3000 మందితో జనగామ చౌరస్తా వరకు పాదయాత్ర చేశారు .16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచందర్ ఆధ్వర్యంలో బిజెపి నుండి బిజెపి నుండి వంద మంది కార్యకర్తలు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఒకటో వార్డు బిల్ బుల్ సింగ్ ఆధ్వర్యంలో 150 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ....ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ప్రజల యొక్క జీవన విధానం మారుతున్న ఆశతో తెలంగాణ ఉద్యమానికి చేర్యాల జనగామ ప్రాంత ప్రజలు ముందుండి తెలంగాణ ఉద్యమాన్ని నడిపిస్తే ఈనాడు ఉద్యమ ద్రోహులు అందలమెక్కి ఉద్యమకారులను బయటికి పంపించి కెసిఆర్ తన యొక్క నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నాడని మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. జనగామ పట్టణంలో నిర్వహించిన హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్ర కార్యక్రమంలో పాల్గొని జనగామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ ఉద్యమంలో ముందుండి తెలంగాణ ఆకాంక్షను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చేర్యాల జనగామ ప్రాంత ప్రజలతో ఉపయోగపడ్డారు. ఇక్కడ జనగామ నియోజకవర్గంలో కుట్రపూరితంగా స్థానికేతరుడైన ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని బలవంతంగా జనగామ ప్రజలపై రుద్దితే ప్రజలకు మేలు చేయాల్సిన ఎమ్మెల్యే ప్రజలు రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే ఇక్కడి ప్రాంత రైతుల ప్రయోజనాలను కాపాడాల్సిన ఎమ్మెల్యే వారి ప్రయోజనాలను పక్కనపెట్టి స్వార్థపూరితంగా హనుమంతపూర్ లోని ఆయన వ్యవసాయ భూములకు నీటిని మళ్లించుకుని దౌర్జన్యాలకు పాల్పడడం మంచి పద్ధతి కాదని హెచ్చరిస్తున్నా. నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు జనగామ నియోజకవర్గంలోని నర్మెట్ట మండలంలో నేను భూములు కొని విద్యాసంస్థలు నెలకొల్పితే స్థానికేతరుడైన ముత్తిరెడ్డి ప్రజల భూములను కబ్జాలు చేస్తూ నిరంతరం కబ్జాలే ధ్యేయంగా పని చేస్తూ ఉన్నాడు. జనగామలో స్థానికేతడైన ముత్తిరెడ్డి అరాచకాలు అన్యాయాలు దౌర్జన్యాలు రోజురోజుకు పెరిగిపోతాయి జనగామ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులు మీ ఆగడాలను నిన్ను తరిమి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 6వ వార్డు కౌన్సిలర్ వంగాల కళ్యాణి –మల్లారెడ్డి, జనగామ కాంగ్రెస్ సీనియర్ నాయజులు మాజీ కౌన్సిలర్ చారబుడ్డి దయాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కంచ రాములు, 9వ



వార్డు కౌన్సిలర్ ముస్త్యాల చందర్, 16 వ వార్డు కౌన్సిలర్ గాదపాక రామచందర్,బొట్ల నర్సింగరావు, ఆలేటి సిద్ధిరాములు, జాయ మల్లేశం, మోటె శ్రీనివాస్, మచ్చ ప్రవీణ్, కోటా నాయక్,ఆకుల లక్ష్మయ్య,మేక స్వామి, ఉడుముల నర్సింలు, తోట ప్రకాష్, కళ్యాణం రామస్వామి, సింగిల్ విండో మాజీ చైర్మన్ జిల్లెల్ల సిద్ధారెడ్డి, గాదె మోహన్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, జిల్లా నాయకులు, అల్లం ప్రదీప్ రెడ్డి, చేర్యాల మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, కాటం మల్లేషం, మంజె మల్లేషం, కామిడి జీవన్ రెడ్డి, రాగుల శ్రీనివాస్ రెడ్డి, ఓబుల్ కేషవపూర్ నాయకులు రాజిరెడ్డి, దాసరి శేఖర్, మల్కాపేట ఉప సర్పంచ్ బాల్ సింగ్, బోరెల్లి సిద్ధులు, ఆకుల లక్ష్మయ్య, సిద్ధంకి సర్పంచ్ సుంకరి శ్రీనివాస్ రెడ్డి నిర్మల, గోపిరాజపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జంపన్న, పెద్దపహడ్ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, బచ్చన్నపేట ఎంపిటిసి నల్లగొని బాలకిషన్, ఎంపిటిసి మసూద్, జ్యోతి భాస్కర్, అమృత రెడ్డి, దిడిగే రమేష్, మోహన్ రెడ్డి, హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతినెలా ఒకటిన వేతనాలు విడుదల చేయాలి

- కలెక్టరేట్ ఎదుట యు.ఎస్.పి.సి. నిరసన

**జగిత్యాల మార్చి 24 (ప్రజామంటలు):** నిర్ణీత సమయానికి వేతనాలు రాక ఉద్యోగ, ఉపాధ్యాయులు ఇబ్బందులకు పడుతున్నారని ప్రతినెలా ఒకటిన వేతనాలు విడుదల చేయాలని, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులను మార్చి చివరికి చెల్లించాలని యూఎస్పీసి జగిత్యాల జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట యు.ఎస్.పి.సి. జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన చేపట్టి అనంతరం జిల్లా ట్రెజరీ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్పీసి నాయకులు మాట్లాడుతూ.... ధనిక రాష్ట్రమని ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వేతనాలకై కేటాయింపులు చేస్తున్నా ప్రతినెలా ఒకటిన వేతనాలు, పెన్షన్లు చెల్లించడం లేదన్నారు. సప్లిమెంటరీ వేతనాలు, సెలవు జీతాలు, బీమా సొమ్ము, జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ పేమెంట్స్, లివ్ ఎన్ క్యాష్, పీఆర్సీ బకాయిలు, మెడికల్ రీ ఎంబర్స్మెంట్, పెన్షన్ బకాయిలు వంటి బిల్లులన్ని నెలల తరబడి మంజూరు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ సంఘాలు, యూఎస్పీసి ప్రభుత్వానికి, ఆర్థిక శాఖకు నివేధించామని ఎలాంటి ఫలితం లేదని వారం రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న బకాయిలు మంజూరు చేసేందుకు ఆర్థిక శాఖ చొరవచూపడం లేదన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి పెంచడానికి యూఎస్పీసి రెండు దశల్లో ఉద్యమ కార్యాచరణ తీసుకొందని అందులో మొదటి భాగంగా రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపి డి.టి.ఓ. కు వినతిపత్రం అందజేశామన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే మార్చి చివరి వరకు క్లియర్ చేయాలని, ప్రతినెలా ఒకటినే వేతనాలు చెల్లించాలని ఇలా జరగని పక్షంలో ఈ నెల 28 న హైద్రాబాద్ లోని ఇందిరాపార్క్ జరిగే మహాధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూఎస్పీసి నాయకులు




తిరు కోవెల శ్యాంసుందర్, బోగ రమేష్, ఎన్నం రాంరెడ్డి, దూమాల శంకర్ బాబు, మంతెన కౌశిక్ కుమార్, అంబటి భూమేశ్వర్, కొక్కుల రామచంద్రం, నరేందర్, గొడుగు రఘుపతి యాదవ్, తులసి ఆగమయ్య, వేణుగోపాల్, ఎడ్ల గోవర్ధన్, రామ్ నరేష్, ప్రసాద్, సత్యనారాయణ, రాచమల్ల మహేష్, గండి రాజయ్య, అప్పాల గంగయ్య, వెయ్య లచ్చన్న, వేముల సుధాకర్, జాన్ వెస్లీ, ఫక్రుద్దీన్, జి. చంద్రమౌళి, కొత్త రామ్ కుమార్, చిలుక రవీందర్, జిడ్డిగి మనోహర్ తదితరులున్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**రాయికల్ మార్చి 24 (ప్రజామంటలు):** రాయికల్ పట్టణ శివాజీ గార్డెన్స్ లో రాయికల్ పట్టణ, మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొని కార్యకర్తలను ఉదేశించి అనుసరించాల్సిన వ్యూహాలు పట్ల దిశానిర్దేశం చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్ర శేఖర్ గౌడ్. మంత్రి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం లో అనేక అభివృద్ది సంక్షేమ పథకాలు అమలు



అయ్యాయి. ప్రతి పక్ష నాయకులుకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు. దేశ భక్తి అనే ముసుగులో దేశాన్ని సర్వనాశనం చేస్తున్నారు. బ్యాంక్ లలో 12 లక్షల కోట్లు అప్పు చేసి పారిపోయిన బడా వ్యాపారుల అప్పు రద్దు ఎలా చేస్తారు. అదానీ షేర్ల నష్టం వల్ల ఎల్ఐసి పెట్టుబడి పెట్టి వేల కోట్లలో ఆస్తి ఆవిరి అయింది. ఇదంతా పేదల సొమ్ము కాదా అని ప్రశ్నించారు. గతంలో పంట నష్ట పోతే ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపాన పోలేదని, బ్యాంక్ లో లోన్లు కట్ చేశారని అన్నారు. నేడు రైతు బందు ద్వారా ఎకరా 10 వేలు ఇస్తూ, అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు 10 వేల ఆర్థిక సహాయం అందజేస్తమని ముఖ్యమంత్రి ప్రకటన చేసారు. అభివృద్ధి పథకాలలో కేంద్ర వాటా ఉంటే బిజెపి పాలిట రాష్ట్రాల్లో అమలు అవుతున్నాయా అని ప్రశ్నించాలి. హిందూ, ముస్లిం అనే మతాల చిచ్చు పెట్టి రాజకీయ పబ్బం గడుపుతున్నారు బిజెపి నాయకులు ప్రజలు గమనించాలి అని కోరారు. కాంగ్రెస్ అధికార దాహంతో మాత్రమే విమర్శలు చేస్తుందని, 40 సం. రాలు అధికారంలో ఉండి ఏం చేశారు..ఇప్పుడు అధికారం లోకి వస్తే ఎం చేస్తారు అని ప్రశ్నించారు. మంచి ప్రభుత్వానికి అండగా ఉండాలని, మంచి ప్రభుత్వం ఉంటే రాష్ట్రం సుభిక్షంగా ఉండి, ప్రజలకు మంచి జరుగుతుంది అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బంపర్ మెజారిటీ తో గెలుపు తథ్యం. మంచి మనసున్న, సేవాగుణం ఉన్న ఎమ్మెల్యే సంజయ్ ఉన్నడని అందరూ కష్ట పడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ మోర హనుమండ్లు, ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్, జెడ్పీటీసీ అశ్విని జాదవ్, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్, పాక్స్ ఛైర్మెన్ లు ఏనుగు మల్లారెడ్డి, రాజ లింగం, సర్పంచుల ఫోరం శ్రీనివాస్, ఎంపీటీసీ ల ఫోరం నాగరాజు, జిల్లా, మండల రైతు బందు సమితి సభ్యులు లాల్ చావుల రాజన్న, మోహన్ రావు, ఆర్ టి ఎ జిల్లా మెంబర్ సుధాకర్ రావు, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్, బాపు రావు, సర్పంచులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీ లు, ఉప సర్పంచ్ లు, ప్రజా ప్రతినిదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపికైన రేణుకుంట్ల మురళి

**జనగామ మార్చి 24 (ప్రజామంటలు):** జనగామ మండలంలోని ప్రాథమిక పాఠశాల మరిగడి ప్రధానోపాధ్యాయులు, ప్రముఖ కవి, రచయిత, గాయకులు సనత్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్, విశ్వంభర సాహిత్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల మురళి ఉగాది పురస్కారానికి ఎంపికైనారు. తెలుగు వెలుగు సాహిత్య జాతీయ వేదిక ఆధ్వర్యంలో వివిధ రాష్ట్రాలు ఆంధ్ర, తెలంగాణ,కర్ణాటక, ఒరిస్సా,యానం, పాండిచ్చేరి, తమిళ నాడు నుండి 1000 మంది కవులలో 100 కవులను జాతీయ ఉగాది పురస్కారానికి ఎంపిక చేశారని మురళి తెలిపారు.తెలుగు వెలుగు సాహిత్య జాతీయ సంస్థ నిర్వహించిన అంతర్జాల సమావేశాలలో పాల్గొని వివిధ అంశాలపై తాను రాసి, చదివిన కవితలలో టాప్ టెన్ లో నిలిచిన



ప్రముఖమైన కవితలు–జీవన నాదం, కథ చెపుతాను ఊ కొడతారా, గురజాడ అడుగు జాడలో, అనుబంధాలు–ధనబంధాలు, శ్రమ రాగం, లేతగులాబీలు.నన్ను ఈ పురస్కారానికి ఎంపిక చేసిన తెలుగు వెలుగు సాహిత్య వేదిక జాతీయ అధ్యక్షులు శ్రీ పక్కి రవి శేఖర సత్యనారాయణ మూర్తి, మోటూరి నారాయణ రావుకి, దాలినాయుడు మాష్టారు కి, మీసాల చినగౌరి నాయుడుకి, తెలుగు వెలుగు నిర్వాహకులకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. మురళి కి జాతీయ ఉగాది పురస్కారం రావడం పట్ల జనగామ కవులు, కళాకారులు, రచయితలు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమం

**హుస్నాబాద్ 24 మార్చి (ప్రజామంటలు):** 23 మార్చ్ రోజున 2019లో కర్ణాటక రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా నీరజ్ మోడీ మరియు మోడి పేర్లు ఉన్నవాళ్లు వీరి వల్ల దేశం ఇబ్బందులకు గురవుతుంది అన్న మాటకు గుజరాత్ లో ని సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండు సంవత్సరాల జైలు



శిక్ష అని తీర్పును నిరసనగా హుస్నాబాద్ నియోజకవర్గం హుస్నాబాద్ మండల కేంద్రం లో గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ నిరసన ధర్నా కార్యక్రమము చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమం లో పిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, అక్కన్నపేట మండలాధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, కోహెడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, చిగురుమామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, హుస్నాబాద్ మున్సిపల్ కౌన్సిలర్స్ చిత్తారి పద్మ, భూక్య సరోజన, వల్లపు రాజు, పున్నసది లావణ్య, పట్టణ మహిళా అధ్యక్షురాలు బ్లాన్డినా, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెన్నవేని విద్యాసాగర్, వివిధ హొదాలలో ఉన్న మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com